KSR02B129C
ENTERED

జూనియర్ జయప్రద

ప్రజాశక్తి
ఆదివారం అనుబంధం
జులై 17, 2016

E

పేపర్.. పేపర్...





సునా'యాస'ంగా...

బాలీవుడ్‌లో నటనతో పాటు డైలాగ్ డెలివరీ కోసం యాసకీ ప్రాధాన్యత ఎక్కువైంది. బాలీవుడ్ తారల డిక్షన్ రేస్‌లో ముందుంది దీపిక పదుకోన్. 'చెన్నయ్ ఎక్స్ ప్రెస్'లో తమిళమ్మాయిగా కనిపించిన దీపిక మళయాళీగా, గుజరాతీ అమ్మాయిగా కొన్ని సినిమాల్లో నటించేందుకు ఆ భాషలతో పాటు యాసనీ నేర్చేసుకుంది. 'పీకూ' సినిమాతో బెంగాలీ భాష నేర్చుకోవాలనుకునే తన కల కూడా నెరవేరింది దీపికకి. సర్బజిత్ పాత్రలో నటించిన రణదీప్ హుడా పంజాబీ యాసలో చెప్పిన డైలాగ్ ఎంతో మంది ప్రేక్షకుల్ని ఆకట్టుకుంది. కహానీ సినిమాతో బెంగాలీ ఉచ్ఛారణలో ఆరితేరిన విద్యాబాలన్‌కి బెంగాలీ చిత్రాల్లో నటించే అవకాశాలు కూడా దక్కాయి. బాజీరావ్ మస్తానీలో మరాఠా యోధుడిగా కనిపించిన రన్‌వీర్ సింగ్ మరాఠీ యాస కోసం 21రోజులు సాధన చేశాడు. నవాజుద్దీన్ సిద్ధికి తన కొత్త సినిమా 'తీన్'కి సరైన బెంగాలీ యాస కోసం డైరెక్టర్లు కూడా బెంగాలీ భాషలోనే చర్చించేవారట. 'తను వెడ్స్ మను' కంగనా రనౌత్‌కి మంచి పేరు తెచ్చిపెట్టిన చిత్రం. అందులో హర్యాన్వీ పాత్రలో ఒదిగిపోయింది కంగనా. కండల వీరుడు సల్మాన్ కూడా తన కొత్త చిత్రం కోసం హర్యాన్వీ రెజ్‌లర్‌గా యాసతో కుస్తీపడ్డాడు.

KSR02B129 ENTERED

జూనియర్ జయప్రద



మలయాళంలో ఆ మధ్య 'ప్రణయం' చిత్రంలో జయప్రద నటించారు. ఆమె పాత్ర యవ్వనంలో ఉండగా కూడా ప్రేమ కథ నడుస్తుంది. మరి జయప్రద టీనేజర్‌గా ఎలా కనిపిస్తారు. అందుకే ఆ పాత్రకు నివేద థామస్‌ను ఎంచుకున్నారు. పాత్రలో జూనియర్ జయప్రదగానే కాదు నటనలోను ఆమె స్థాయిని అందుకుంటుందని నివేదకు ప్రశంసలు దక్కాయి. బాల నటిగా తెరంగేట్రం చేసిన నివేద నాటికల్లోను నటించింది. ఆ తర్వాత వెండి తెరపై మెరిసింది. తెలుగింటి, తమిళింటి, కన్నడ ఇంటి, మలయాళీ ఇంటి అమ్మాయిగా చూడగానే అనిపించే నివేదను వెతుక్కుంటూ దక్షిణాది సినీ అవకాశాలొస్తున్నాయి.

కేరళలోని కన్నూర్‌లో 1995 అక్టోబర్ 15న నివేద పుట్టింది. పదో తరగతి వరకూ చెన్నైలో చదివిన నివేద ప్రస్తుతం ఎస్ఆర్ఎం విశ్వవిద్యాలయంలో ఆర్కిటెక్చర్ కోర్సు చేస్తోంది. బ్రిలియంట్ స్టూడెంటే కాదు.. ప్రతిభున్న బ్యాడ్మింటన్ క్రీడాకారిణి కూడా. పదో తరగతిలో పాఠశాల పోటీల్లో బంగారు పతకాన్ని కైవసం చేసుకుంది.



- ఆరేళ్ల వయస్సులో తొలిసారిగా 2001లో తమిళంలో 'రాజరాజేశ్వరి' సీరియల్ ద్వారా నటన ప్రపంచంలోకి అడుగుపెట్టింది.
- తర్వాత 'మై డియర్ భూతమ్', అరసి, 'శివమయమ్' వంటి టీవీ సీరియల్స్‌లో నటించింది.
- 2003లో మలయాళ చిత్రం 'ఉత్తర'లో మొదట సారిగా నటించింది. ఐదేళ్ల తర్వాత గోపిక, ప్రముఖ నటుడు జయరామ్ హీరో హీరోయిన్లుగా వచ్చిన 'వేరుతే అరు భార్య' చిత్రంలో జయరామ్‌కు కూతురుగా నటించి మెప్పించింది.
- ఈ చిత్రంలో ఆమె నటనకు మలయాళ చిత్ర సీమ నుంచి ప్రశంసలు లభించాయి. ఉత్తమ బాల నటి పురస్కారాల్ని దక్కించుకుంది.
- అప్పటి నుంచి తమిళ, మలయాళీ సినీ అవకాశాలు రావడం ఎక్కువయ్యాయి.
- అప్పుడు కూడా కథానాయికగా మాత్రం చేయలేదు. ఏ సినిమాలో చేసినా సహాయ నటి పాత్రలే ఎక్కువగా వచ్చాయి. కానీ తనను తాను నిరూపించుకోవడం కోసం కో-స్టార్‌గా చేస్తూనే కథానాయిక అవకాశాల కోసం అన్వేషించేది.
- ఆమె నటించిన మలయాళ చిత్రాలు 'చాప్ప కురిష్', 'తత్తత్తైన్ మారయత్తు' పెద్ద విజయాలు సాధించాయి.
- 2001లో తమిళంలో సముద్రఖని దర్శకత్వంలో వచ్చిన 'పోరాలి'లో స్వాతితో కలసి నటించింది. శశికుమార్, అల్లరి నరేష్ ఇందులో హీరోలు.
- 2013లో మలయాళ కామెడీ-థ్రిల్లర్ 'రోమన్స్'లో నటించింది. ఇందులో కథానాయికగా అవకాశం దక్కింది. ఆ చిత్రం బాక్సాఫీస్ వద్ద కలెక్షన్ల వర్షం కురిపించింది.
- తర్వాత 'నవీన సరస్వతి సబతమ్' అనే చిత్రంలోను కథానాయికగా చేసింది. ఈ సినిమా బాక్సాఫీస్ వద్ద రూ. 45 కోట్లు కలెక్ట్ చేసి రికార్డు నమోదు చేసింది. ఆ చిత్రంలో జయశ్రీ పాత్రలో వర్ధమాన గాయకురాలిగా చేసి ప్రేక్షకులను మెప్పించింది.
- 2014లో తమిళ సూపర్ స్టార్ విజయ్ హీరోగా చేసిన 'జిల్లా'లో అవకాశం వచ్చింది.
- తర్వాత ఏడాది కమల్ హాసన్ చిత్రం 'పాపనాశమ్'లో మంచి పాత్రలో నటించింది. ఇది మలయాళంలో విడుదలైన 'దృశ్యం' చిత్రానికి తమిళ్ రీమేక్. తెలుగులో కూడా ఇదే టైటిల్‌తో విడుదలైంది. కమల్‌కు పెద్ద కుమార్తెగా నటించింది.
- మలయాళంలో ఈ చిత్రానికి ముందు ఏడాది 'మణి రత్నం' అనే సినిమాలో కథానాయికగా చేసింది.
- ఇటీవల తెలుగులో నాని హీరోగా చేసిన 'జెంటిల్‌మన్' చిత్రంలో కథానాయికగా చేసి మెప్పించింది. ఈ సినిమాలో ఈమె నటనకే ప్రేక్షకులు కనెక్ట్ అయ్యారు. ఇప్పుడు మరో తెలుగు చిత్రంలో కథానాయికగా ఎంపికైంది.
- ప్రస్తుతం నవీన్‌చంద్ర హీరోగా చేస్తున్న 'జూలియెట్ లవ్ ఆఫ్ ఇడియట్' సినిమాలో చేస్తోంది.
- నివేద థామస్‌కు మోటార్ రేసింగ్ అంటే చాలా ఇష్టం. ఈమె అభిమాన హీరో అజిత్ కుమార్.

- కొప్పుశెట్టి దేవరాజు

ఇండెక్స్

విజేత..................3
ఈ గెలుపు వేరే

ప్రత్యేకం.............. 4
పీహెచ్‌డీ తర్వాత వ్యవసాయం

కార్టూన్ పంచ్......... 5

వింత లోకం...........10
కొకైన్ ఎలుగుబంటి

కొత్త పుస్తకాలు........11
తెలుగుదనంలో 'మామ్' కథలు

కవిత్వమ్...............14
నా నీడను వేరు చేసిందెవరు

పేపర్... పేపర్

అట్టమీది కథ...6

నా కళ్లతో - 12
అండమాన్‌లో
ఆ నాలుగు రోజులు

స్ఫూర్తి....................15
దళిత్ ఫుడ్స్

తెలుసా 16
67 నిమిషాలు..

కథ.......................18
సొంతిల్లు

రుచి.....................21
చార్‌చోరీ

బాల నేస్తాలు.............23
ఎనిమిదేళ్లకే గేమింగ్ యాప్

పద వికాసం.....
....24

రంగుల లోకం

రంగుల ప్రపంచంలో రంగులు మనిషి మీద ఎంతో ప్రభావం చూపుతాయో మనందరికి తెలిసిన విషయమే. మనిషి యొక్క ఆలోచనను కూడా మారుస్తాయని కర్ణాటక జైలు సిబ్బంది మరో మారు నిరూపించారు. ఖైదీల ప్రవర్తనలో మార్పు తీసుకురావడానికి ఈ రంగులను వాడటం నిజంగా అద్భుతంగా ఉంది. భారతదేశంలో నూటికి తొంభై శాతం మంది ఇప్పటికి కట్టెల పొయ్యిని వాడుతున్నారు అని చెప్పడంలో సందేహం లేదు. పొగ చూరిన వారి బతుకుల్లో వెలుగు నింపడానికే అన్నట్టు మన కేరళకు చెందిన నలుగురు విద్యార్థులు నీటితో వంట గ్యాస్ అనే పరికరాన్ని కనుగొన్నారేమోన నిపిస్తుంది. ఈ పరికరం మార్కెట్లోకి తొందరగా రావాలని కోరుకుంటున్నాను.

- కోటి, ప్రకాశం

తల రాతలు మారాలి

మన దేశం అభివృద్ధి చెందుతూ ఉన్న దేశం, పూర్తి స్థాయిలో ఎప్పుడు అభివృద్ధి చెందుతుందో తెలియని సామాన్యులు. తమ తల రాతలు ఎప్పుడు మారుతాయో తెలియని నిరుపేదలు. మా జీవితాల మీద వేసిన



మరకలను తుడిచేసుకుంటూ గమ్యం వైపు అడుగులు వేయాలని కోరుకునే ఆశాజీవులు. మా సంకల్పం ముందు రాతిబండలు సైతం నలిగిపోవాల్సిందే అని వెలిగెత్తి చాటుతూ తమ తర్వాతి తరాన్ని చీకటి నుంచి బయటపడేసి వెలుగు పల్లకీ ఎక్కించాలని ఆశపడుతున్నారు ఈ మురికి వాడ ప్రజలు. వారి అభివృద్ధికి మన వంతు సాయం తప్పక అందించాలని ఆశిస్తున్నాను.

- రాము, కడప

అజిత్ ఆదర్శప్రాయుడు

ఆడపిల్ల అని తెలిసి కడుపులో ఉన్నప్పుడే చిదిమేయాలని చూసే ఈ రోజుల్లో తనకు సంబంధంలేని ఆడపిల్లల కోసం వారి భవిష్యత్తు కోసం తనే ఓ తండ్రిలా మారిపోయిన అజిత్ సింగ్ నిజంగా ఆదర్శప్రాయుడు. వ్యభిచార కూపాల్లో మగ్గిపోతున్న చిన్నారులను దగ్గరికి తీసుకొని వారి జీవితాల్లో వెలుగుని నింపుతున్నాడు. ప్రతివారం తెలుసా అంటూ మాకు తెలియని విషయాలను నేర్పుతున్న మీకు ధన్యవాదాలు. చాక్లెట్‌కు సంబంధించిన ఎన్నో విషయాలను ఈవారం తెలుసుకున్నాం. ఈ వారం నవ్వుల్ పువ్వుల్ , రుచి, కార్టూన్ పంచ్ చాలా బాగున్నాయి.

- స్వాతి, కర్నూలు

వినూత్న ప్రయోగం

ఆధునిక యుగంలో ఉద్యోగాల వేటలో పడి పిల్లలు తమ వారిని మరిచిపోతు వస్తూంటారు. అలాంటిది భూమంతా చుట్టొస్తానంటే ఎవరు మాత్రం ఒప్పుకుంటారు. అలాంటి సమస్యే మనడికి తగిలితే వాటినిఎలా పరిష్కరించాడో చాలా అద్భుతం వివరించారు. నీటితో వంట గ్యాస్ తయారు చేయడం నిజంగా అద్భుతం.

- రాజు, నందలూరు

సంచికపై మీ అభిప్రాయాలను పంపాల్సిన చిరునామా: స్నేహ, ప్రజాశక్తి, డోర్ నెం: 27-30-4, ఆకుల వారి వీధి, గవర్నర్ పేట, విజయవాడ.-520002.
మెయిల్ అడ్రస్ : snehaweekly.praja@gmail.com

ఈ గెలుపు వేరే!

లధాక్ ఓ పర్వత అద్భుతం. పర్యాటకులకు, సాహస యాత్రికులకు అరుదైన గమ్యం. ఆ గమ్యంలో మరో అద్భుతం జరుగుతోంది. ఎప్పుడో వింటర్ ఒలంపిక్స్ అప్పుడు దేశంలోని పత్రికల్లో అప్పుడప్పుడూ కనిపించే పదం ఐస్ హాకీని అంతటా మరింత పరిచయం చేసేందుకు స్టిక్ పట్టుకుందా ప్రాంతం. కెప్టెన్‌గా ఆ లక్ష్యాన్ని గోల్ పోస్ట్‌లోకి నెట్టేందుకు ప్రయత్నిస్తున్నాడు త్సేవాంగ్ గ్యాల్ట్‌సన్. మిగతా జట్టు సమిష్టి కృషితో త్సేవాంగ్ ప్రయత్నాన్ని అంతర్జాతీయ పోటీల్లో వినబడేలా చేస్తోంది. ఈ జట్టు గెలుపు పోరాటం ప్రత్యర్థులపై కాదు అస్తిత్వం కోసం. 43 అంతర్జాతీయ పోటీల్లో ఒకసారి మాత్రమే (మకావ్ జట్టుపై) గెలిచిన వీరి గెలుపు వేరే.

130 కోట్ల మందికి పట్టని ఓ క్రీడను భుజాల మీదేసుకున్నారు 22 మంది ఐస్‌హాకీ జట్టు సభ్యులు. అమెరికా నుంచి సొంత ఖర్చులు పెట్టుకుని వచ్చి కోచింగ్ ఇస్తున్నారు అమెరికాకు చెందిన ఆడమ్ షెర్లిప్. కానీ జట్టులో ఒకరిద్దరు పోగా అందరూ లధాక్‌వాసులే. వారికి టిబెట్ ప్రాంతపు భోటీ భాష మాత్రమే వచ్చు. షెర్లిప్ మాట్లాడేది ఆంగ్లమే. కోచ్‌గా ఆయన మాటల్ని వినాల్సిందే మరి ప్రత్యామ్నాయం. దుబాసీ అబ్దుల్ హకీమ్ గిరి అతి వేగంగా మాటల్ని తర్జుమా చేసేసి మాట బలం పోకుండా చూస్తాడు. 2009 నుంచి ఆట పరికరాలు, ఇతర ఏర్పాట్ల కోసం జట్టే డబ్బు సిద్ధం చేసుకుంది. భారత్ తరపున ఐస్ హాకీకి ప్రాతినిథ్యం వహిస్తున్న జట్టు పరిస్థితిది. గతేడాది కువైట్‌లో జరిగిన టోర్నీకి ప్రయాణ ఖర్చులకు కూడా లేకపోతే సామాజిక మాధ్యమాల ద్వారా హాష్‌టాగ్ సపోర్ట్‌ఐస్‌హాకీ పేరిట ప్రచారం చేసి క్రౌడ్ ఫండింగ్ ద్వారా నిధులు సేకరించారు. ఇంత గడ్డు పరిస్థితులున్నా కూడా ఆ జట్టు రింక్‌లో బ్లేడ్‌లపై దూసుకుపోవడం ఆపలేదు. లధాక్ ప్రాంతపు దుర్భేద్యమైన పర్వతాలు స్ఫూర్తి రగిల్చాయేమో ఎన్ని అవాంతరాలు ఎదురైన మొక్కవోని దీక్షతో తమ ప్రాణప్రదమైన క్రీడను వదల్లేదు. అదే ఐస్ హాకీని లేహ్, లధాక్ ప్రాంతంలో క్రికెట్ కన్నా ఎక్కువ ఆదరించేలా చేసింది. ఈ విషయంలో 23 ఏళ్ల త్సేవాంగ్ గ్యాల్ట్‌సన్ కీలక పాత్ర పోషించాడు. అతడికి ఐదేళ్లుండగా ఆ క్రీడతో పరిచయం ఏర్పడింది. వందేళ్ల క్రితమే బ్రిటిషర్లు ఈ క్రీడను షిమ్లాలోని హిమాలయాల సైన్యంలో ప్రవేశపెట్టారు. అలా అది పౌరులకు కూడా చేరింది. కెనడా నుంచి ఎక్కువ మంది క్రీడాకారులు వచ్చి ఇక్కడ దాని విస్తృతపరిచారు. ఐదేళ్ల వయసులోనే త్సేవాంగ్ రింక్‌లో అడుగుపెట్టాడు. రింక్‌లంటే క్రీడా ప్రమాణాలతో పటిష్ఠంగా ఏర్పాటు చేసిన మైదానాలు కావు. సరస్సులు గడ్డకట్టుకుపోతే వాటి మీదే ప్రాక్టీస్ చేసేవాడు. వాటి మీదే అంతర్జాతీయ పోటీలన్నంత తీవ్రంగా ఉంటాయి స్థానిక పందేలు. అభిమానులు కూడా స్కేట్‌లు ధరించి హడావుడి చేస్తుంటారు. అలాంటి వాతావరణంలో త్సేవాంగ్ ఐస్ హాకీకి అంకితం కాకుండా ఎలా ఉంటాడు. సరైన ఆట పరికరాలు

లేక తీవ్రగాయాలైన సందర్భాలున్నాయి. అయినా స్టిక్ వదల్లేదు. తన శరీరం పూర్తిగా అధీనం తప్పిపోయేంత వరకు ఆడుతూనే ఉంటానని ఆయన ఉద్వేగంగా చెబుతాడు. అంత ఇష్టముంది కాబట్టే తానొక్కడే అని కాకుండా మిగతా జట్టు సభ్యుల్ని కూడా కేవలం రింక్‌లోనే కాక బయట కూడా ముందుకు నడిపిస్తుంటాడు. ఈ నాయకత్వ లక్షణాలే అతణ్ని భారత ఐస్ హాకీ జట్టుకు కెప్టెన్ చేసింది. ఒట్టి కర్రలతో నునుపు రాళ్లను స్ట్రైక్ చేస్తూ ఆట నేర్చుకున్న ఆ బృందమే ఇప్పుడు అంతర్జాతీయ పోటీల్లో భారత్ జెండా రెపరెపలాడేలా చేస్తోంది. ఏడాదిలో కేవలం రెండు నెలలు మాత్రమే ఘనీభవించే సరస్సుల వల్ల వారి శిక్షణ కుదురుగా సాగడం లేదు. కువైట్, ఒమన్ వంటి అధికోష్ణ ప్రాంతాల్లో సైతం ఐస్ హాకీ రింక్‌ల్ని నిర్వహిస్తే దేశంలో మాత్రం పరిస్థితి వేరేలా ఉంది. 2011 దక్షిణాసియా వింటర్ గేమ్స్ సందర్భంగా డెహ్రాడూన్‌లో రింక్‌ను ఏర్పాటు చేశారు. దానిలో ప్రాక్టీస్ చేయొచ్చనే ఆశతో త్సేవాంగ్ అక్కడే చదువు కొనసాగించాలను కున్నాడు కూడా. కానీ గేమ్స్ అయ్యాక దాన్ని మూసివేశారని తెలిసి నిరాశ చెందాడు. మరో ఎదురుదెబ్బ ఏమిటంటే ఆ క్రీడా పరికరాలు దేశంలో లభించవు. మనవాళ్లకు అందుబాటులో ఉండేవి సెకండ్ హ్యాండ్‌వి. కెనడా జట్టు తరచూ ఇక్కడకు వచ్చి ఆడటమే కాక పరికరాలను వివిధ సంస్థల ద్వారా సేకరించి అందిస్తుంటుంది. క్రికెట్‌ను ఆరాధించే 100 కోట్ల జనముండటంతో బీసీసీఐ ఇప్పుడు పటిష్ఠంగా ఉంది గానీ, 1983లో ఇంగ్లండ్‌కు భారత క్రికెట్ జట్టు వెళ్లేందుకు డబ్బులు లేని పరిస్థితి. లతా మంగేష్కర్ కచేరీ ఏర్పాటు చేసి నిధుల్ని అందించి ఆదుకుంది. ఐస్ హాకీ భవితవ్యం కూడా ఇలానే మలుపు తిరుగుతుందని హిమ ప్రాంతపు అభిమానుల ఆశ. ఒక్కసారి టీవీలో లైవ్ వస్తే దేశమంతటా అభిమానులు పెరుగుతారని త్సేవాంగ్ బలంగా నమ్ముతున్నాడు. ప్రో కబడ్డీ అదే చేసింది. లైవ్‌లో వారి ఆటను చూడలేకున్నా ఇంటర్‌నెట్ ద్వారానైనా వీక్షించి చప్పట్లు కొడదాం. ✦

సాధారణంగా నేటి యువతరాన్ని చదువు పూర్తయ్యాక ఏం చేయాలని అనుకుంటున్నారని ప్రశ్నిస్తే ఫారిన్ వెళ్ళాలనో లేదా పెద్ద ఉద్యోగం చేయాలనో చెప్తారు. కానీ ప్రీతి విర్కార్ మాత్రం పిహెచ్‌డి పూర్తయ్యాక వ్యవసాయం చేస్తానంటున్నారు. కూరగాయల్ని పండించాలనుకుంటున్న ఆమె ఆసక్తి కారణం ఏమిటంటే..



పీహెచ్‌డీ తర్వాత వ్యవసాయం

ఉత్తర భారతదేశంలోని హిమాలయాల్లోని శివాలిక్ పర్వత ప్రాంతంలో డూన్ లోయ ఉంటుంది. అక్కడే మనకు జీవ శాస్త్రం పీహెచ్‌డి విద్యార్థి ప్రీతి విర్కార్ వ్యవసాయ క్షేత్రంలో మొక్కల్ని పరిశీలిస్తూ కనిపిస్తుంది. నవధాన్య బయో డైవర్సిటీ ఎడ్యుకేషన్ ఫామ్‌లో డా॥ వందన శివ పర్యవేక్షణలో 'తుమ్మెదల జీవావరణం–మొక్కల నుంచి ఆహార సంపాదన' అనే అంశంపై ఆమె అధ్యయనం చేస్తున్నారు. నవధాన్య ప్రపంచవ్యాప్తంగా వలంటీర్లకు, వ్యవసాయ విద్యార్థులకు వివిధ కోర్సులను నిర్వహిస్తోంది. డెహ్రాడూన్ శివార్లలోని డూన్ వ్యాలీలో రామ్‌ఘడ్ అనే ఓ చిన్న గ్రామంలో ఇది ఉంటుంది. ఆ గ్రామం నవ ధాన్యాల పంటకు పుట్టిల్లు. నవధాన్య సీడ్ బ్యాంక్‌లో 2000 రకాల విత్తనాలున్నాయి. ఆవు మూత్రము, పేడ, మట్టి మిశ్రమం గల వెదురు బుట్టల్లో విత్తనాలు నిల్వ చేసుకొనే విధానంలో శిక్షణ తీసుకోవటానికి వేర్వేరు ప్రాంతాల నుంచి రైతులు ఇక్కడికి వస్తుంటారు. ఈ పద్ధతిలో గింజలను నిల్వ చేసుకోవటం వల్ల అవి ఎక్కువ రోజులు ఉంటాయి. పూణే నివాసి అయిన ప్రీతిని ఈ పద్ధతి బాగా ఆకట్టుకుంది. పాత పద్ధతుల్లో సేంద్రీయంగా వ్యవసాయం చేస్తే ఆరోగ్యకరమైన పంట లభిస్తుందని అక్కడకు వెళ్లాకే ఆమెకు తెలిసింది. ఇదే కాదు ఆమెకు వ్యవసాయం గురించి చాలా విషయాలు తెలిశాయి. ఇప్పుడంతా కూడా ఆర్గానిక్ ఉత్పత్తులను ఆరోగ్యం కోసం ఖరీదెక్కువైనా కూడా కొంటున్నారు. ఈ పద్ధతి విదేశాల నుంచి పరిచయమైందని అందరూ భావిస్తారు కానీ, దేశంలో ఎప్పటి నుంచో ఈ విధానం ఉందని ఆమె గ్రహించింది. అధికోత్పత్తి కోసం రసాయనాలపై ఎక్కువగా ఆధారపడిన ఇప్పటి సాగు తీరు మారాలని ఆమె మాట. సేంద్రీయ పద్ధతుల్లో వ్యవసాయం చేయటం మనం దాదాపుగా మర్చిపోయాం. అందరికీ తిండి గింజలు అందించాలంటే సేద్యానికి రసాయనాలు తప్పకుండా వాడాలనే ఆలోచన నాటుకు పోయింది. ఈ ఆలోచనను మార్చేందుకే ఆమె వ్యవసాయం చేయాలని భావిస్తోంది. పీహెచ్‌డీ పూర్తయ్యాక ఇంటికి వెళ్ళి వ్యవసాయం చేస్తానంటున్నారు. ఆ ప్రాంతంలో కేవలం వరి మాత్రమే పండిస్తారు. ఇలా ఒకే రకపు పంటకు నేలను అలవాటు చేసి సారాన్ని దెబ్బతీస్తున్నారని.. సేంద్రీయ పద్ధతుల్లో ప్రీతి కాయగూరలు పండించాలనుకుంటున్నారు. పెద్ద చదువు చదివిన అమ్మాయి వ్యవసాయం చేయడం అందులోను ఏ రసాయనాలు వాడకుండా సేంద్రీయ పద్ధతిపై ఆధారపడటం, వరికి భిన్నమైన కూరగాయ పంటను పండించడం చూసైనా కొంతమంది రైతుల్లోనైనా మార్పు వస్తుందని ఆమె భావిస్తున్నారు. కేవలం రైతులే కాదు వ్యవసాయ విద్యార్థుల్ని కూడా ఆమె సేంద్రీయ పద్ధతుల్లో సాగు చేయాల్సిందిగా ప్రోత్సహిస్తున్నారు. నవధాన్యలో దీనికి సంబంధించిన తరగతుల్ని కూడా నిర్వహిస్తున్నారు. ఇదే కాదు వ్యవసాయ అనుబంధ విషయాలపై కూడా ఆమె దృష్టి సారించారు. ఒకసారి శ్రమదానం కార్యక్రమంలో భాగంగా ప్రీతి విర్కార్ దేశాటన చేసినపుడు 37 జాతులకు చెందిన ఆవులు ఉన్నట్లు తెలుసుకున్నారు. దేశీ జాతి ఆవు మూత్రం వ్యవసాయంలో ఎన్నో రకాలుగా ఉపయోగపడుతుందని గమనించారు. కానీ అధిక పాల దిగుబడి కోసం జెర్సీ ఆవును అంటిపెట్టుకున్నారని తెలుసుకున్నారు. దేశీ ఆవు వాటితో పోల్చిదే పాలు తక్కువగానే ఇవ్వచ్చు, కానీ ఎక్కువ వ్యాధినిరోధక శక్తి కలిగి ఉండటమే కాదు ఎక్కువ శ్రమ శక్తిని అందిస్తుందని ప్రీతి రైతులకు చెబుతున్నారు. వ్యవసాయ క్షేత్రం నుంచి లభించే ప్రతీది కూడా మరల ఉపయోగించుకో వీలైందని ఆమె చెబుతారు. సాధారణంగా రసాయనిక ఎరువులతో చేసే సేద్యంతో పోల్చితే సేంద్రీయ వ్యవసాయానికి అయ్యే ఖర్చు చాలా తక్కువ. కానీ సేంద్రీయ ఉత్పత్తులు మాత్రం చాలా ఖరీదైనవి. ఎందుకంటే ఈ సేద్యం చాలా శ్రమతో కూడుకుంది. పైగా అన్ని కాలాల్లో పండించటం సాధ్యం కాదు. వెనుకటి తరాలకు వ్యవసాయం పట్ల, ఆరోగ్యం పట్ల చక్కని అవగాహన ఉందని గ్రహించిన ప్రీతి వాటిని అందరికీ చేరువ చేయాలని ప్రయత్నిస్తున్నారు.

- సింహాద్రి నాగ శిరీష

కార్టూన్ పంచ్



నవ్వుల్ - పువ్వుల్

కవలలు

అప్పారావుకి కవల పిల్లలు పుట్టారు.
వాళ్ళకి ఇలా పేర్లు పెట్టాడు.
తార- సితార
మళ్ళీ కవలలు పుట్టారు. వాళ్ళ పేర్లు
పీటర్- రిపీటర్
మళ్ళీ కవలలు పుట్టారు. వాళ్ళకి ఇలా పేర్లు పెట్టాడు
మ్యాక్స్-క్లైమాక్స్
మళ్ళీ కవలలు పుట్టారు.
దాంతో ఇక చాలనుకుని వాళ్ళకి ఇలా పేర్లు పెట్టాడు.
స్టాప్- ఫుల్‌స్టాప్.



సూత్రం

లెక్కల టీచర్ని భార్య షాపింగ్‌కు డబ్బులు అడుగుతుంది.
ఏ సూత్రం ప్రకారం నువ్వు షాపింగ్‌కు ఇంత డబ్బు డిమాండ్ చేస్తున్నావు? అని అడిగితే
మంగళ సూత్రం ప్రకారం అని చెబుతుంది భార్య.

పిచ్చి

సోము తన మిత్రుడు రాముతో కొన్ని ప్రశ్నలు అడుగుతాను వాటికి ఎస్ లేదా నో చెప్పాలని అన్నాడు.

సోము: నువ్వు పిచ్చివాడివా?
రాము: నో..
సోము: నీకు పిచ్చి పట్టిందా?
రాము: నో
సోము: నీకు పిచ్చి తగ్గిందా?
రాము:................



‘పేపర్.. పేపర్...’ అనే పిలుపుతో సైకిల్ బెల్ ట్రింగ్‌మనిపిస్తూ గుడ్ మార్నింగ్ చెబుతారు పేపర్ బాయ్‌లు. పేపర్‌ని చుట్టి రాకెట్‌లా ఎగరేస్తూ సీదా పై అంతస్తుకు చేరుస్తారు. ఆ చేయితిరుగుడు వారి జీవితాల్ని ఉన్నత శిఖరాలకు చేరాలనే కాంక్షది. వారు పెట్టే కేక బతుకు మార్చుకోవాలనే కసిది. బతుకాటలో ఓడేందుకు ఒప్పుకోని చాలామంది తొలి ఉద్యోగం పేపర్ బాయ్‌గానే. సమయానికి పత్రికందించాలనే వారి క్రమశిక్షణనే తొలి విలువైన పాఠాన్ని జీవితాల్లోకి ఇంకించి బతుకు పరుగును దౌడు తీయిస్తుంది. సాదాసీదాగా కనిపించే వీరు దేశాలకు అధ్యక్షులయ్యారు, జాతి వివక్షను దునుమాడిన నాయకులయ్యారు, వ్యక్తులే శక్తులయ్యారు, ఆ వివరాలు తెలుసుకోవాలంటే వీరి జీవితాల్లోకి తొంగి చూడాల్సిందే.

పేపర్.. పేపర్...

- అద్దేపల్లి శర్వాణి

సమాచార రంగంలో వచ్చిన మార్పులతో టి.వి., ఇంటర్నెట్, మొబైల్ యాప్స్ ఇలా ఎన్ని ప్రసార మాధ్యమాలు అందుబాటులోకొచ్చినా పొద్దున్నే ఒక కప్పు కాఫీ తాగుతూ పేపర్ చదవడం చాలా మందికి దినచర్యలా మారిపోయింది. తెల్లవారి నిద్రలేచే సమయానికి ఇంటి ముందు పేపర్ కనబడకపోతే చిర్రుబుర్రులాడుతాడు ఇంటాయన. ఇక రుచులు, అందానికి తుది మెరుపులు, మహిళా వికాసం కోసం పేపర్‌ని తిరగేస్తుంటారు వనితలు. అమ్మా నాన్నా తమకి కావాల్సిన పేజీల్ని ఎవరికి వారు పంచుకుని తిరగేస్తుంటే జీవితంలో ఏదో మిస్సయిపోయినట్టు సినిమా,స్పోర్ట్స్ పేజ్ కనిపించలేదంటూ ఫీలయిపోతుంటారు టీనేజర్లు. ఇలా ఇంటిల్లి పాదినీ ఒకే చోట కాసేపు కట్టిపడేస్తున్న పేపర్ కోసం ఎంత మంది కష్టపడతారో, మనకు టైమ్‌కి పేపర్ అందిస్తున్న పేపర్‌బాయ్ దినచర్య ఎలా మొదలౌతుందో మనలో చాలా మందికి తెలీదు. విలేకరులు తెచ్చిన సమాచారాన్ని వార్త రూపంలో సరైన క్రమంలో సబ్‌ఎడిటర్‌లు తీర్చిదిద్దుతారు. అలా క్రోడీకరించిన వార్తలన్నిటినీ పేజ్‌లో అందంగా అమర్చే పని పేజ్ డిజైనర్లది. ప్రూఫ్ రీడర్‌ల్ని దాటాక సమగ్ర సమాచారంతో రూపుదిద్దుకున్న పేజీల్ని ఫైనల్ చేసేది మాత్రం ఎడిటరే. ఎంతో మంది చేతులు మారిన పేపర్ ప్రింటింగ్ ప్రెస్‌లో ప్రింట్ అవగానే బండిల్స్ రూపంలో వాహనాల్లో కొన్ని పాయింట్లకి చేరుస్తారు. పత్రికకి ఏజెంట్లుగా పనిచేసే వ్యక్తులు వాటిని అందుకోవడంతోటే అసలు పని మొదలౌతుంది. పగలంతా డ్యూటీ చేసి ఎంతో మంది గాఢనిద్రలోకి జారుకునే ఆ నిశీధిలోనే పేపర్‌బాయ్‌లు పని మొదలెడతారు.

తెల్లవారుఝాము 3:30 కల్లా వివిధ దినపత్రికల



హాలీవుడ్ సూపర్ స్టార్

హాలీవుడ్ సూపర్‌స్టార్, ఫిల్మ్ మేకర్ అయిన టామ్ క్రూస్ తన 19వ ఏట యాక్టింగ్ మొదలు పెట్టాడు. కెంటుకీలోని లూయిస్‌విల్లే ప్రాంతంలో చిన్న తనంలోనే పేపర్ బాయ్‌గా తొలి ఉద్యోగాన్ని ప్రారంభించాడు క్రూస్. అద్భుత నటనతో గోల్డెన్ గ్లోబ్ అవార్డ్, అకాడెమీ అవార్డుల్ని గెలుచుకున్నా పేపర్ బాయ్‌గా తన బాల్య జ్ఞాపకాలు తనకెంతో ప్రేరణనిచ్చాయంటాడు.

నుండి తమ వద్దకి వచ్చిన పేపర్ బండిల్స్ అన్నిటినీ విభజించి ఏ పత్రికకు ఆ ప్రతులను సిద్ధం చేస్తారు. యంత్రాల్లా చెకాచెకా వాటిని పేర్చేసి పేపర్ కట్టల్ని సైకిళ్లపై పెట్టుకుని 'పేపర్.. పేపర్...' అంటూ సాగిపోతారు. గుమ్మం తలుపు తెరిచే లోపు ఇంటి ముంగిట దిన పత్రికను చేర్చేసి బెల్ కొట్టి నిద్ర లేపుతారు. వేగంగా పేపర్ వేస్తూ తెల్లారేలోపు తమ పని ముగించుకుంటారు. పదిహేనేళ్లు నిండని వాళ్లు కొందరైతే యాభైలు దాటినవాళ్లు మరికొందరు. చలాకీగా సైకిల్‌ను నడిపిస్తూ ఆగకుండానే పేపర్‌ను రెండో అంతస్తుకు ఎగరేస్తూ వారు చేసే విన్యాసాల్ని చూస్తే ఒక్క క్షణం విస్మయంతో పాటు మనకి తెలీని కొత్త ఉత్తేజం అందుతుంది.

ఈ రూట్‌లో..

చాలా మంది తమకు తెలిసిన ప్రాంతంలోనే దారుల్ని మరిచిపోతుంటారు. దారి మిస్సయ్యామంటూ ఎలా చేరుకోవాలని మిత్రుల్ని

అడుగుతుండే సందర్భాలు మనం తరచూ చూస్తూనే ఉంటాం. అలాంటిది పేపర్ బాయ్‌లు తాము వెళ్లే దారులే కాదు పేపర్ వేయాల్సిన ఇళ్లని కూడా చాలా జాగ్రత్తగా గుర్తుపెట్టుకుంటారు. ఒక్క ఇల్లు కూడా మిస్సవకుండా టైమ్‌కి పేపర్ డెలివరీ చేయడం అంత తేలికైన విషయమేంకాదు. అలాంటిది ఏడెనిమిది తరగతులు చదివే ఈ చిన్నారులు అంత కచ్చితంగా 60-70 ఇళ్లని గుర్తుపెట్టుకుంటూ సమయానికి పేపర్ అందిస్తున్నారంటే నిజంగా వారి జ్ఞాపక శక్తి అద్భుతమని చెప్పొచ్చు. ఇంత చిన్న వయసులో ఇంత కష్టపడటమెందుకనే ప్రశ్న మనలో తలెత్తక మానదు. స్కూల్ ఫీజ్‌లు, కుంటుంబ పోషణ, చేతి ఖర్చులు ఇలా ఒక్కొక్కరిదీ ఒక్కో అవసరం. ఉపాధి కోసం ఈ పనిలోకొచ్చి ఏళ్ల తరబడి ఈ వృత్తిలో కొనసాగుతూ వృత్తిని వదులుకోలేని పెద్దవారు కొందరైతే, కుటుంబానికి భారం కాకూడదని పేపర్ బాయ్‌గా చేసేవారు మరికొందరు. పేపర్ విసరడంలో చేయి తిరిగిన పెద్దలే కాదు ఎన్నో నగరాల్లో ఇంటర్, డిగ్రీ చదివే యువకులెంతోమంది పేపర్ బాయ్‌లుగా పనిచేస్తున్నారు. పొరపాటున అటుఇటయితే పేపర్ టైమ్‌కి ఇస్తున్నారనే విషయాన్ని కూడా మర్చిపోయి తెగతిట్టేస్తుంటారు సదరు ఓనర్లు. ఎంత కోపం వచ్చినా చాలాచోట్ల చిరు నవ్వుతోనే సాగిపోవాల్సి వస్తుంటుంది. పత్రికని సకాలంలో అందించాలనే పట్టుదలతో పనిచేసే పేపర్ బాయ్ ఒక సామాజిక వారధి. రోజుకి వీళ్లు కొన్ని వందల పేపర్లని వేస్తుంటారు. పేపర్ సమయానికి వస్తేనే పాఠకులు సంతోషిస్తారు. పత్రికకి పాఠకులకి వారధిగా నిలిచే పేపర్‌బాయ్ సంపాదించేది మాత్రం నెలకు 1000-1500 వరకే ఉంటుంది. వాతావరణంలో మార్పులు, చలి ఇలా వేటినీ లెక్క చేయకుండా పనిచేసే పేపర్ బాయ్‌కి వర్షాకాలం వచ్చిందంటే ఇక కష్టాలు రెట్టింపవుతాయి. అసలే కుండపోత వర్షం... వానపడుతున్నా పేపర్ లేటైందని విసుక్కునే వారు కొందరైతే పేపర్ తడిసిందని మరోటి ఇవ్వమని అరిచేవారు మరికొందరు. 'లెక్క ప్రకారం తెచ్చే పేపర్లలో ఒక్కటి తగ్గినా ఎవరూరుకుంటారు చెప్పండి' అని వివరించినా వారి మాటలు పట్టించుకోకుండా పేపర్ వేయించుకునే వారు అరిచేస్తుంటారు. అందుకోసం ఒక్కోసారి వాళ్లు వేసుకొచ్చిన రెయిన్ కోట్‌లనే పేపర్లు తడవకుండా కప్పుతుంటారు. నెలంతా పేపర్ వేయడమే కాదు పేపర్ బిల్ వసూలు చేయాల్సిన బాధ్యత కూడా పేపర్



బాయ్‌దే. 9, 10 తరగతులు చదివే పిల్లలే ఎక్కువగా ఉండడంతో వీరికి పేపర్ బిల్ వసూలు చేయడం కత్తిమీద సాములా మారుతుంది. బిల్లు రాబట్టకపోతే ఏజెన్సీ నుంచి జీతం అందదు. ఇవ్వమని గట్టిగా నిలదీయడం కాదు కదా బతిమాలినా కొందరు రేపురా మాపురా అంటూ తిప్పుతుంటారు. గట్టిగా అడిగితే రేపటి నుండి పేపర్ వేయడం మానేయమని బెదిరిస్తుంటారు. ఎదురు ప్రశ్నిస్తే ఏజెంటుకి కంప్లెయింట్ ఇస్తారనే భయం కూడా ఉంటుంది.

తొలి పేపర్ బాయ్

న్యూయార్క్ సన్ పత్రిక ఇచ్చిన ప్రకటన ద్వారా పదేళ్ల వయసులో బార్నీ ఫ్లాహర్టీ 4 సెప్టెంబర్ 1833లో

పేపర్ బాయ్‌గా చేరాడు. తొలినాళ్లలో పేపర్ బాయ్‌గా తొలి తర్ఫీదేంటంటే దూరంగా ఉన్న పొదల్లోకి పేపర్‌ని విసరడం. ఇలా కొన్నాళ్ల సాధనతో వృత్తిలో స్థిరపడ్డాడు బార్నీ ఫ్లాహర్టీ. వార్తా పత్రికల్లో పేపర్ బాయ్‌లు ఉద్యోగులు కారు. అప్పట్లో నాలుగు కూడళ్ల వద్ద ప్రధాన రహదారుల వద్ద పేపర్లని అమ్మేది పేపర్ బాయ్‌లే. వార్తా పత్రికలకు అమ్ముడవ్వని కాపీలను డిస్కౌంట్ రేటుకి కొనుక్కుని అమ్మే ఫ్రీ ఏజెంట్లుగా కూడా పనిచేసేవారు. వీరి వద్ద పేపర్ అమ్ముడవ్వకపోతే తిరిగి వాటిని సదరు పత్రికకి అప్పచెప్పలేని పరిస్థితి వీరిది. కుటుంబంలో తీవ్ర ఇబ్బందులతో దుర్భరమైన జీవితాన్ని గడుపుతున్న వీరికి పేపర్ అమ్ముడవ్వకపోతే పూట గడవడం కష్టమయ్యేది. అలాంటి పరిస్థితులనెన్నో ఎదుర్కొన్న బార్నీ ఫ్లాహర్టీ తనలాంటి ఎందరో పేపర్ బాయ్‌ల సంక్షేమం కోసం ఉద్యమాన్ని చేపట్టాడు. 1899లో న్యూయార్క్ నగర వీధుల్లో పేపర్ బాయ్‌లు చేసిన స్ట్రైక్‌తో ప్రముఖ దినపత్రికలు దిగిరావలసి వచ్చింది. దిన పత్రికల చరిత్రలో ఇదో మైలురాయని చెప్పొచ్చు. బార్నీ ఫ్లాహర్టీ కృషితో పేపర్ బాయ్‌ల జీవితాల్లో వెలుగులు నిండటంతో అతడు పేపర్‌బాయ్‌గా మారిన సెప్టెంబర్ 4వ తేదీన పలు పత్రికా సంఘాలు ఇప్పటికీ న్యూయార్క్‌లో 'న్యూస్ పేపర్ క్యారియర్ డే'గా జరుపుకుంటున్నాయి. ఫ్లాహర్టీ 225వ వార్షికోత్సవం సందర్భంగా అమెరికాలోని హ్యూస్టన్‌లో టెక్సాస్ ప్రెస్ అసోసియేషన్ 2005లో పేపర్ బాయ్ బార్నీ ఫ్లాహర్టీ కాంస్య విగ్రహాన్ని స్థాపించింది.

గౌరవం పెరుగుతుంది

పొద్దునే పేపర్ బాయ్ తెచ్చే దిన పత్రికతోనే రోజు మొదలు పెట్టే చాలా మందికి వారి జీవితం పట్టదు. బాగోగుల్ని అడగాలన్నా అంత సమయం కూడా ఉండదు. మాట కలిపే లోపు మరో ఇంటికి దిన పత్రికలకు రెక్కలు కట్టి చేర్చాలి మరి. కొందరికి పేపర్ వేయడమనే విషయంపై చిన్న చూపు ఉంటుంది. కానీ వారి క్రమశిక్షణని చూస్తే గౌరవం పెరుగుతుంది. వారి జీవిత లక్ష్యాలను చూస్తే ఉద్విగ్నులమవుతాం. వారి కలలను చూస్తే నివ్వెరపోతాం. వారి విజయాలను చూస్తే స్ఫూర్తి పొందుతాం. ఎప్పుడు ఏ శిఖరాలను చేరుకుంటారో ఎవరు చెప్పగలరు. వివిధ దేశాలకి చెందిన ప్రసిద్ధ రచయితలు, క్రీడాకారులు, నటులతో పటు మన దేశానికి చెందిన జ్ఞాన పీఠ్ అవార్డు గ్రహీత రావూరి భరద్వాజ, బాలగంగాధర తిలక్, విశ్వ నాథన్ ఆనంద్, తెలుగు మీడియా దిగ్గజం రామోజీ రావు పేపర్ బాయ్‌గా పనిచేసిన వారే.

భారత రత్నం

భారతదేశ అణుక్షిపణి రూపకర్త అబ్దుల్ కలాం గురించి తెలీనివారుండరు. యువతకి ఆయనో రోల్‌మోడల్. సైంటిస్ట్ అవ్వాలనుకునే వారే కాదు పెద్ద కలల్ని నిజం చేసుకోవాలనుకునే వారి గుండెల్లో స్ఫూర్తిగా ఉంటారు కలాం. తొలినాళ్లలో పేపర్ బాయ్‌గా ఆయన పనిచేశాడు. కలాం తండ్రి జైనులాబ్దీన్ పడవ నడిపేవారు. తాను చదువుకోకపోయినా ఏడుగురు సంతానంలో కలాం చురుకుగా ఉండడంతో అతన్ని బాగా చదివించాలనుకున్నాడు. తండ్రి రోజు వారీ సంపాదన కుటుంబాన్ని పోషించడానికి సరిపోక కలాం బాల్యం కష్టాల కడలిలోనే సాగింది. ఉదయం నాలుగు గంటలకే లెక్కలు నేర్చుకోడానికి స్నానం ముగించుకుని రామేశ్వరంలోని తన ఇంటివద్ద ఉన్న ఒక ఉపాధ్యాయుడి దగ్గరికి వెళ్లేవారు కలాం. శిక్షణ పూర్తిచేసుకున్నాక తన సోదరుడితో కలిసి పేపర్‌బాయ్‌గా పనిచేశాడు. అప్పట్లో ఆ ప్రాంతంలో కరెంటు కూడా లేకపోవడంతో చీకటి దారుల్లో ప్రయాణించి సమయానికి పేపర్‌ని అందించాల్సొచ్చేది. ఉదయం అమ్మ ఇచ్చిన రొట్టెలతో కడుపునింపుకున్న కలాంకి మళ్లీ రాత్రి 11గంటలకి రోజు పనులు ముగిసేవి. పేపర్ వేసి కలాం సంపాదించిన దాంట్లో తల్లి కొంత పొదుపుచేసి కుటుంబ పోషణ, విద్య కోసం ఉపయోగించేది.

మార్టిన్ లూథర్ కింగ్ జూనియర్

మైకేల్ కింగ్ సీనియర్, అల్బర్టా విలియమ్స్ రెండో సంతానంగా మార్టిన్ లూథర్ కింగ్ జనవరి 15 1929లో జన్మించారు. పౌరహక్కుల కార్యకర్తగా చాలా మందికి సుపరిచితులైన మార్టిన్ లూథర్ తాతగారు ఎడి విలియమ్స్ ప్రాంతీయ మినిస్టర్‌గా ఏళ్ల తరబడి కొనసాగినా 1893లో అట్లాంటా ప్రాంతానికి చేరుకోవడంతో తీవ్ర జాతి వివక్షని ఎదుర్కొన్నారు. ఓ రెస్టారెంట్‌లో నల్లజాతి వారికి అనుమతి లేదంటూ బాల్యంలో తిరస్కరించబడ్డ మార్టిన్ చదువుకోవాలనే పట్టుదలతో ఎన్నో చిన్న వృత్తుల్లో కొనసాగడంతోపాటు పేపర్ బాయ్‌గా పనిచేశారు. అడ్వకేట్ వృత్తిని చేపట్టారు. సామాజిక సమానత్వం కోసం పోరాడుతూ ప్రాణాలొదిలిన ఆయన జీవితం స్ఫూర్తిదాయకం.



అపర కుబేరుడు

బెర్కర్‌షైర్ హాత్‌వే సీఈవోగా వారెన్ బఫెట్ సుపరిచితుడు. ఫోర్బ్స్ మ్యాగజైన్ నివేదికల ప్రకారం 4108 బిలియన్లతో బఫెట్ ప్రపంచ అపర కుబేరుల్లో తొలి స్థానాల్ని సంపాదించుకున్నాడు. ఆగస్టు 30, 1930లో అమెరికాలోని ఒమాహాలో జన్మించిన వారెన్ పదమూడేళ్ల వయసులో వాషింగ్టన్ పోస్ట్ పత్రికకి పేపర్‌బాయ్‌గా పనిచేశాడు. తర్వాత గుర్రపు పందాలపై సూచనల్ని అందించేందుకు సొంత పేపర్‌ని నడిపేవాడు. లెక్కల్లో చురుగ్గా ఉండే వారెన్ చిన్నతనం నుండి పొదుపు మీద శ్రద్ధ చూపడమే కాదు పేపర్ బాయ్‌గా పనిచేస్తూ రూ.80,566తో 40 ఎకరాల వ్యవసాయ భూమిని కొన్నాడు. తన 16వ యేట పెన్సిల్వేనియా



బాలల లోకంలో ధ్రువతార

చిన్నాపెద్దా తేడా లేకుండా ప్రతి ఒక్కరూ ఇష్టంగా చూసే కార్టూన్లు డిస్నీవి. ఎబిసి, ఇఎస్‌బిఎన్, డిస్నీ ఛానెళ్లతో పాటు డిస్నీల్యాండ్‌లు తదితర వ్యాపార సామ్రాజ్యమున్న వాల్ట్ డిస్నీ కంపెనీకి యజమానులు డిస్నీ అతడి సోదరుడు రాయ్. తండ్రి కుటుంబాన్ని పట్టించుకోకపోవడంతో పేదరికంతో డిస్నీ బాల్యం దుర్భరంగా మారింది. 1901లో చికాగోలో పుట్టి పెరిగిన వాల్ట్ డిస్నీ తన తొమ్మిదో ఏట కుటుంబంతో కలిసి కేన్సాస్ నగరంలో స్థిరపడ్డాక సోదరుడు రాయ్‌తో కలిసి పేపర్ బాయ్‌గా పనిచేశాడు. బడి చదువు కన్నా చార్లీ చాప్లిన్ ప్రదర్శనలే డిస్నీని ఆకట్టుకున్నాయి. రెడ్ క్రాస్ యూనిట్‌లో చేరాలన్న తన కల నిజమవ్వకపోవడంతో కార్టూనిస్ట్‌గా మారి ప్రముఖ టెలివిజన్ ఛానళ్ల అధిపతిగా ఎదిగాడు.

విశ్వవిద్యాలయంలో బిజినెస్ మేనేజ్‌మెంట్ పూర్తిచేశాక వ్యాపార రంగంలో కొత్త ఆలోచనలు, ప్రయోగాలతో బిలియనీర్‌గా మారాడు.

పాప్ లెజెండ్

90ల నాటి పాప్ మ్యూజిక్ దిగ్గజం 'శాన్ కాంబ్స్'. 'నోవే అవుట్' ఆల్బమ్‌తో పాప్ సింగ ర్‌గా పేరు తెచ్చు కున్నాడు కాంబ్స్. 'డిడ్డీ' ఆల్బమ్‌తో గ్రామీ అవార్డు పొందిన ఈ పాప్ గాయకుడు 1993లో 'బ్యాడ్ బాయ్ ఎంటర్‌టైన్‌మెంట్' అనే సొంత రికార్డ్ లేబుల్‌తో పాటల రికార్డింగ్ ప్రొడ్యూసర్‌గా మారాడు. వివిధ వస్తువుల్ని విక్రయిస్తూ లోకల్ మార్కెట్‌ని శాసించే స్థాయికి ఎదిగాడు. వ్యాపారవేత్తగా గొప్పపేరు దక్కించుకున్న కాంబ్స్ బాల్యం మాత్రం సవాళ్లతోనే సాగింది. 1969లో

దీర్ఘకాలం పేపర్‌బాయ్‌గా రికార్డ్

పాశ్చాత్య దేశాల్లో 'పేపర్ బాయస్', 'పేపర్‌గాల్స్'గా 18వ శతాబ్దంలోనే యువత గౌరవాత్మకంగా భావించడంతో ఎంతో మంది దీర్ఘకాలం పేపర్ బాయ్‌గా కొనసాగే వారు. అయితే అత్యధికకాలం పేపర్ బాయ్‌గా రికార్డు కొట్టింది మాత్రం 'డార్‌చెస్టర్' 93 ఏళ్ల టెడ్ ఇథన్‌గ్రామ్. 22 ఏళ్ల వయసులో 1942లో పాకెట్ మనీ కోసం టెడ్ పేపర్‌బాయ్‌గా మారాడు. అప్పటి నుండి నిరంతరం పేపర్‌వేస్తూ అమెరికాలోని మాంక్టన్ నగర వీధుల్ని కలియతిరగడం అతనికెంతో ఆనందాన్నిచ్చింది. నగరవాసులకు ఒక్కరోజు కూడా పేపర్ మిస్సవకుండా 71ఏళ్ళ పాటు ఈ వృత్తిలోనే కొనసాగాడు. మొదట్లో సైకిల్‌పై పేపర్ వేసేవాడు టెడ్ ఇన్‌గ్రామ్. అయితే కొన్నాళ్లకి మోకాళ్లనొప్పులు రావడంతో కాలినడకనే పేపర్ వేసేందుకు వెళ్లేవాడు. వృద్ధాప్యంతో ఆరోగ్యసమస్యల్ని ఎదుర్కొంటున్న టెడ్‌ని కుటుంబ సభ్యులు పేపర్ వేయడం మానుకొమ్మని వారించారు. ఏళ్ల తరబడి కొనసాగిన వృత్తిని మానుకోవడానికి ఇష్టపడని ఇన్‌గ్రామ్ 2013లో తను పత్రిక నుంచి రిటైర్ అయ్యేవరకూ పేపర్ వేసేవాడు. పేపర్‌లని డెలివరీ చేసి దీర్ఘకాలం కొనసాగిన పేపర్‌బాయ్‌గా గిన్నిస్ రికార్డును అందుకున్నాడు. ఇంతకీ టెడ్ తన పేపర్ బాయ్ కెరీర్‌లో సెలవు తీసుకుంది రెండు రోజులు మాత్రమే. అదీ నగరంలో మంచు తుఫాను ఏర్పడి నగర వీధులు మంచుతో కప్పబడిపోయాయి. దీంతో తనూ బైటికి రాలేకపోయానని చెప్తాడు.

న్యూయార్క్‌లోని హార్లెమ్ ప్రాంతంలో పుట్టిన కాంబ్స్ చిన్నతనంలోనే తండ్రి చనిపోవడంతో చదువు కోసం పేపర్ బాయ్‌గా మారాడు.కొంతకాలంలోనే మరికొందరు పేపర్ బాయ్‌లకి ఉపాధి కల్పిస్తూ వారానికి ఏడు వందల డాలర్లని సంపాదించేవాడు శాన్ కాంబ్స్.

ఐఐటీ, ఐఐఎమ్‌లలో ఎంట్రీ

మైసూర్‌లోని ఒక నిరుపేద కుటుంబంలో పుట్టిన ప్రశాంత్ తండ్రి నిర్మాణ రంగంలో కూలి పని చేసేవాడు. తండ్రికి వచ్చే కూలి డబ్బులు కుటుంబ అవసరాలకి ఏమాత్రం సరిపోకపోవడంతో పార్ట్‌టైమ్ ఉద్యోగం చేయాలనుకున్నాడు. తన హైస్కూల్ విద్య కొనసాగిస్తూనే ప్రముఖ ఆంగ్ల దిన పత్రిక 'టైమ్స్ ఆఫ్ ఇండియా'కు పేపర్ బాయ్‌గా చేరాడు. ఉదయాన్నే పేపర్ వేసి కుటుంబానికి ఆసరాగా నిలబడ్డాడు ప్రశాంత్. ఎస్ఎస్‌సి పరీక్షలు పూర్తయ్యే సమయానికి ఐఐటీ వంటి ప్రవేశ పరీక్షల గురించి అతడికి తెలీదు. కాలేజీలో చేరిన కొత్తల్లో పాఠ్యాంశాలన్నీ చాలా క్లిష్టంగా అనిపించేవి. కష్టపడి నేర్చుకోవడంతో ప్రశాంత్‌కి అవేమీ ఆటంకమవ్వలేదు. కొందరు ఉపాధ్యాయుల వద్ద, కోచింగ్ సెంటర్‌లో నేర్చుకున్న మెళకువలతో పట్టు సాధించాడు. ఐఐటి ఎంట్రన్స్‌లో ప్రశాంత్‌కి 225 ర్యాంక్ వచ్చి ఇంజనీరింగ్ చేయాలన్న కల నెరవేరనుంది. ఇప్పుడు ప్రశాంత్ స్ఫూర్తితో అన్న వసంత కుమార్, చెల్లి చందన కూడా చదువులో ముందంజలో ఉన్నారు.

ఐఐఎం కోల్‌కతా బిజినెస్ మేనేజ్‌మెంట్‌లో సీటు సాధించాడంటూ శివ పేరు బెంగుళూరుకి చెందిన ప్రముఖ దినపత్రికల్లో వార్త వచ్చేంత వరకు అతడి గురించి గ్రామవాసులకి తెలీదు. ఎందుకంటే బనస్‌వాడీ ప్రాంతంలో అతనో పేపర్ బాయ్. తండ్రి ట్రక్ డ్రైవర్‌గా చేసేవాడు. అప్పటికే పీకల్లోతు అప్పుతో కుటుంబాన్ని నెట్టుకురావడం తండ్రికి మించిన భారమైంది. చిన్నతనం నుంచే తల్లికి పూలమ్మడంలో సాయపడేవాడు. ఆరో తరగతిలో పేపర్ బాయ్‌గా శివ పార్ట్ టైమ్ ఉద్యోగంతో నెలవారీ తనకొచ్చే రూ.150 ఇంటి ఖర్చులకే సరిపోయేవి. తొమ్మిదో తరగతిలో ఫీజు కట్టలేందంటూ శివను స్కూలు యాజమాన్యం తరగతి నుండి బహిష్కరించింది. తను పేపర్ వేసే క్రిష్ణవేదవ్యాస్ అనే వ్యక్తిని సాయం కోరగా తొలుత 'నువ్వు నాకు పరిచయం లేని వాడివ'ని సాయం చేసేందుకు తిరస్కరించాడు. అతనికి కొన్నాళ్లకి శివ స్కూల్ టాపర్ అని తెలిసింది. అప్పటి నుంచీ శివ చదువుకు అతనే సాయమందిస్తూ వచ్చాడు. అయితే అది అప్పుగా మాత్రమే తీసుకున్నానని తనకి ఉద్యోగం వచ్చాక తిరిగిచ్చేస్తానని కృతజ్ఞతా భావాన్ని వ్యక్తం చేస్తాడు శివ. తన కుటుంబ పరిస్థితులు స్థిమిత పడ్డాక తనలాంటి పేద విద్యార్థుల కోసం 'ఎడ్యుకేట్ ఇండియా' అనే ఛారిటబుల్ ఇన్‌స్టిట్యూషన్‌ని నెలకొల్పాలనుకుంటున్నాడు.

ఇలాంటి పేపర్ బాయ్‌ల నివ్వెర పరిచే జీవిత ప్రస్థానాలు, విజయ కథలెన్నో. అక్కడే చక్రం ఆగిపోతున్న బతుకు పయనాలెన్నో. ఈసారి వినిపించే 'పేపర్ పేపర్' అనే అరుపులో గిర్రున తిరిగే వాస్తవాలెన్నో. పోటీ ప్రపంచపు పరుగులో మరుపులోకి రాకుండా ఓసారి పరికిస్తే, వీలు చిక్కుంచుకుని వారిని కదిలిస్తే స్రవంతిలా ప్రవహించే ఎన్నో కలలు, మరెన్నో కాంక్షలు మార్నింగ్ కాఫీ కన్నా మనసును ఉత్తేజపరుస్తాయి. పతాక శీర్షిక, కథనమంత ఆసక్తిని కలిగిస్తాయి. వారి బతుకు పోరాటాలు, జీవిత పాఠాలు వ్యక్తిత్వ వికాసపు వ్యాసాల కన్నా స్ఫూర్తి రగిలిస్తాయి. ✦

పేపర్ గాళ్

ప్రముఖ మోడల్ క్యాథ్లీన్ మేరీ – (క్యాథీ ఐర్‌ల్యాండ్) 1980లో స్పోర్ట్ మ్యాగ్జైన్లతో సహా పలు మ్యాగ్జైన్ల కవర్ పేజ్ ముఖ చిత్రంగా మారే స్థాయికి చేరుకుంది. క్యాలిఫోర్నియాలోని శాంటా బార్బెరాలో పెరిగిన క్యాథీ ఐర్‌ల్యాండ్ ఓ ప్రముఖ దినపత్రిక ఇచ్చిన పేపర్ బాయ్ యాడ్ చూసి దరఖాస్తు చేసుకుంది. పేపర్ బాయ్ అనుకుని యాజమాన్యం అడిగిన ప్రశ్నలకి సమాధానమిస్తూ తను 'పేపర్ గాళ్' అని చెప్పింది క్యాథ్లీన్. ఉద్యోగమిచ్చేందుకు తిరస్కరించినా ఆమె పట్టుదలను చూసి యాజమాన్యం అంగీకరించింది. తొలినాళ్లలో చీకటి దారుల్లో పేపర్ వేయడం ఆమెకెంతో కష్టంగా ఉండేది. తన తోటి వారి చులకన మాటలతో ఈ వృత్తిని మానుకోవాలనుకున్నా కుటుంబ పరిస్థితి గుర్తొచ్చి ముందుకుసాగారు. సూపర్ మోడల్‌గా ఎదగడానికి పేపర్ గాళ్ అనుభవాలు తనకి ఆసరాగా నిలిచాయని చెప్పేవారు క్యాథీ.



గాలిని అమ్మేస్తున్నారు



స్పెయిన్‌లోని ఇబిజా ద్వీప ప్రాంతం గొప్ప పర్యాటక ప్రదేశం. ఇక్కడ బీచ్‌తోపాటు స్వచ్ఛమైన గాలి కూడా మనసును సేదతీరుస్తుంది. అక్కడికి వెళ్లారనే గుర్తుగా సావనీర్లు తెచ్చుకోవడం కూడా ఎక్కువే. దీన్నంతా జాగ్రత్తగా పట్టేసిన కొందరు 'ఎయిరె డి ఇబిజా' పేరిట అక్కడి గాలిని క్యాన్లలోకి నింపి అమ్మేస్తున్నారు. పర్యాటకులు వీటిని ఎగబడి కొంటున్నారు. ఈ ట్రెండ్‌ను మొదలెట్టింది చైనాకు చెందిన కోటీశ్వరుడు చెన్ గువాన్‌బియావో. 2012లో ఇలా ఆయన అమ్మడం చూసి కెనడాలోని గాలిని 'విటాలిటీ ఎయిర్' పేరిట చైనా మార్కెట్‌లోకి, ఫ్రాన్స్ గ్రామ సీమల్లోని గాలిని 'ఎయిర్ డి మోంట్‌కక్'గా, యేతీ గుహలోని గాలిని రష్యన్లు సొమ్ము చేసుకోవడం మొదలెట్టారు. ఇవన్నీ సరదాగానో సావనీర్లలానో ఫర్లేదుగానీ చివరికి పీల్చేగాలికి కూడా డబ్బు కట్టే స్థాయికి చేరకుండా ఉంటే అదే ఆరోగ్యం.

వింత లోకం

జాగ్రత్త సుమీ!

కంప్యూటర్లు, స్మార్ట్‌ఫోన్లు, అధునాతన గ్యాడ్జెట్లను చూసి చూసి వోర్సెస్టర్‌షైర్‌కు చెందిన రిచర్డ్ కింబర్లీ (36)కి చిర్రెత్తుకొచ్చింది. అలాగనీ ఆయనకు వాటిని వాడటం రాదా అంటే మనోడు 20 ఏళ్లుగా వాటిని రిపేర్ చేయడంలో దిట్ట. కానీ ఇప్పుడెందుకలా ఆ టెక్కులన్నింటినీ వద్దనుకుంటున్నాడంటే ఎలక్ట్రో హైపర్ సెన్సివిటీ(ఈహెచ్‌ఎస్)తో బాధపడుతున్నాడట. ఆ పరికరాలు వెదజల్లే రేడియేషన్ సిగ్నళ్ల వల్ల ఆరోగ్యం పాడైపోయిందని లక్షణంగా సాగుతున్న వ్యాపారాన్ని మూతపెట్టేస్తున్నాడు. వైర్‌లెస్ టెక్నాలజీ వల్ల సమస్యని ఎప్పుడు అర్థమైందంటే 2013లో ఇల్లు, షాపు రెండూ ఒక భవంతిలోనే పెట్టిన తర్వాత. రాత్రుళ్లు నిద్ర పట్టేది కాదట, హింసాత్మకంగా ప్రవర్తన తయారైందట, ఒక్కోసారి అంతా శూన్యమైపోయినట్టుండేదట. వీటికి తోడు తలనొప్పి, అలసట. వైర్‌లెస్ సెట్లన్నింటినీ భవంతి నుంచి తరలిస్తేగానీ కుదుట పడలేదని రిచర్డ్ చెప్పుకొస్తాడు. అందుకే ఓ వ్యాన్‌నే ఇల్లుగా మార్చుకుని రేడియేషన్‌ను నిరోధించే అల్యూమినియం లైనింగ్‌ను దానికి వేసుకుని రోజులు గడుపుతున్నాడు. ఓ ల్యాండ్‌లైన్, కంప్యూటర్ మాత్రం ఉంచుకున్నాడు. ఎందుకంటే తన పరిస్థితిని ఆన్‌లైన్ ద్వారా ప్రపంచానికి పంచుకోవడానికి. ఈ బాపతు ఇద్దరు ఫ్రెంచి మహిళలున్నారు. వాళ్లైతే ఏకంగా అడవుల్లోని ఓ గుహలోకి నివాసాన్ని మార్చుకున్నారు. గ్యాడ్జెట్లని కాస్త జాగ్రత్తగా వాడండి గురూ.



కొకైన్ ఎలుగుబంటి

ఒకప్పుడు మాదక ద్రవ్య నిరోధక దళంలో అధికారిగా పనిచేసిన కెంటుక్కీకి చెందిన ఆండ్రూ థార్టన్-2 చివరికి వాటి అక్రమ వ్యాపారంలోకి దిగాడు. అలా ఓసారి కొలంబియా నుంచి 40 ప్లాస్టిక్ కంటైనర్లలో మాదక ద్రవ్యాలు తరలిస్తూ వాటిని చట్టాహూచీ జాతీయ పార్కులో వదిలేశాడు. దళాల నుంచి తప్పించుకునేందుకు విమానంలోంచి ప్యారాచూట్ సాయంతో దూకాడు కానీ అది చిక్కుకుపోయి టెన్నెసీలో నేలకు ఢీకొని మరణించాడు. కొకైన్ పొట్లాల కోసం వెదుకులాడుతుండగా దళాలకు ఓ ఎలుగు బంటి చనిపోయి కనిపించింది. శవ పరీక్ష చేస్తే దాని పొట్ట నిండా కొకైనే కనిపించింది. డ్రగ్ ఓవర్‌డోస్ వల్ల చనిపోయిన తొలి అడవి జంతువుగా దాని పేరు నమోదు చేశారు. పాబ్లో ఎస్కోబార్‌గా పేరు పెట్టిన వాళ్లు మాదక ద్రవ్యాలు ఎంత ప్రమాదకరమో మిగతా వాళ్లకు తెలియాలనే ఉద్దేశంతో ఖననం చేయకుండా దాన్ని రసాయనాలతో నింపి ప్రదర్శనకు ఉంచారు.

తెలుగుదనంలో 'మామ్' కథలు

ప్రపంచవ్యాప్తంగా చిన్నకథల రచయితల్లో తనదంటూ విశిష్టమైన స్థానాన్ని సంపాదించుకున్న రచయిత సోమర్సెట్ మామ్. ఈయన కేవలం రచయిత మాత్రమే కాదు. గొప్ప యాత్రా ప్రేమికుడు. ప్రపంచంలోని అనేక దేశాలలో సోమర్సెట్ మామ్ పర్యటించాడు. ఇంగ్లాండ్, బోర్నియో, మలయా, మెక్సికో, ఇటలీ, స్పెయిన్, ఇండియా ఇలా ఎన్నో దేశాలను ఆయన సందర్శించాడు. ఆయన రాసిన దాదాపు 150 కథలు ఆయా దేశాల వాతావరణాన్ని ప్రతిబింబిస్తుంటాయి. అటువంటి కథల్లో పదిహేనింటిని ఎన్నుకున్న'ఎలనాగ' తెలుగు చేసి పాఠకులకు అందించారు "సోమర్సెట్ మామ్ కథలు" కథాసంపుటి రూపంలో. ఈ కథల్లో చివరిదైన 'కలుపుమొక్క' అన్నింటి కన్నా పెద్ద కథ. ఈ సంపుటిలో మొదటి కథ 'ఇల్లు', ఆతర్వాత వరుసగా 'కవిరాజు, సంతుష్టుడు, కొలను, సర్వజ్ఞుడు, కాన్సుల్, లూయిస్, లంచ్, పలాయనం, పరాయి ప్రాంతంలో, మూతపడ్డ

సోమర్సెట్ మామ్ కథలు, రచన: (అనువాదం:) ఎలనాగ
పేజీలు: 176,
ధర: రూ.120.
ప్రతులకు: విశాలాంధ్ర ప్రచురణలు

వ్యాపారం, వాగ్దానం, ఆప్తమిత్రుడు, ముత్యాల హారం' కథలున్నాయి. వీటిలో 'నేను' అనే పాత్ర కథని మొత్తం పరిచయం చేస్తుంది. అది బహుశా రచయితే అని భావించవచ్చు. అయితే 'నేను' అనే వ్యక్తి ఈ కథల్లో కీలకపాత్రధారి మాత్రం కాదు. జరిగిన సంఘటనలకు, ఆయా సన్నివేశాలకూ సాక్షి మాత్రమే. సోమర్సెట్ మామ్ కథల్లో ఉన్న వ్యంగ్యాన్ని, చమత్కారాన్ని తెలుగులోకి తీసుకురావడానికి ఈ అనువాదం ద్వారా 'ఎలనాగ' చాలా వరకూ కృతకృత్యులయ్యారు.

అనువాదం సమర్థవంతంగా ఉంది. కథల్లోకి వెళితే పాత్రల పేర్లు తప్ప మిగిలినదంతా తెలుగుదనంతో తెలుగుకథలనే చదువుతున్నామా! అని అన్పిస్తుంది. అయితే కొన్ని చోట్ల మామ్ రాసిన సుదీర్ఘమైన వాక్యాలను కూడా అదేవిధంగా తెలుగులో కూడా సుదీర్ఘంగా అనువాదం చేశారు. వాటిని చిన్న చిన్న వాక్యాలుగా మార్చి రాసుంటే పాఠకులను మరింతగా ఆకట్టుకుంటుంది. కాగా సోమర్సెట్ మామ్ కథల్లో స్త్రీ పాత్రలను వాటి వ్యక్తిత్వాన్నీ కొంత కించపరిచేలా కన్పిస్తుండటం కాస్త ఇబ్బందికరంగా అన్పిస్తుంది. అయితే సోమర్సెట్ మామ్ దృక్పథాన్ని ఈ విషయంలో పాఠకులు అంచనా వేయడానికి కూడా ఇది ఉపకరిస్తుంది. మొత్తమ్మీద తెలుగు పాఠకులకు సోమర్సెట్ మామ్ కథలను సరళంగా, చక్కని శైలిలో అందించిన 'ఎలనాగ' ను అభినందించాల్సిందే.

- బెందాళం క్రిష్ణారావు

పాస్పోర్ట్ సంగతులు

పూర్వకాలంలో దూర ప్రాంతాలకు, ఇతర రాజ్యాలకు ప్రయాణించే దూతలకు, వ్యాపారులకు, ప్రజలకు లెక్కలేనన్ని నిబంధనలు ఉండేవి. వాటిని పాటించని వారిని ఇతర దేశాల గూఢచారులుగా, దేశద్రోహులుగా, దొంగలుగా పరిగణించి మరణ దండన విధించేవారు. కాని పాలక వర్గం యొక్క విశేష సభ్యులు లేదా వ్యాపారులు వారి రాజు నుండి లేఖ పత్రాలున్నవారు ఉచితంగా, సురక్ష మార్గం ద్వారా ఇతర రాజ్యాలు అనుమతించేవి ఆధునిక పాస్పోర్ట్ అనే పదం ఫ్రెంచ్ పదం పాసర్ నుండి వచ్చింది. ఒక పోర్ట్ నుండి ఇంకో దేశంలోని పోర్ట్‌కు బయలుదేరే ముందు అధికార అనుమతి పత్రాల లేఖగా వాడుకలోకి వచ్చింది. నేటి ఆధునిక పాస్పోర్ట్ ఆయా దేశాల అంతర్జాతీయ ప్రయాణం పత్రబద్ధం తప్పనిసరి అయ్యింది. మొదటిసారి భారతదేశంలో పాస్పోర్ట్ తొలి ప్రపంచ యుద్ధ సమయంలో జారీ చేశారు. పాస్పోర్ట్ చట్టం చేశారు.

భారత స్వాతంత్ర్యం తరువాత పాస్పోర్ట్‌లు

జారీ చేసే అధికారం విదేశీ వ్యవహారాల మంత్రిత్వ శాఖకు ఇవ్వబడింది. మొదటి ప్రాంతీయ పాస్పోర్ట్ కార్యాలయాలు ముంబై, కోల్‌కతా, ఢిల్లీ, మద్రాస్, నాగ్పూర్‌లో ప్రారంభించబడ్డాయి. భారతదేశంలో పాస్పోర్ట్‌లు మూడు రకాలున్నాయి. సాధారణ, అధికారిక, దౌత్యపరమైనవిగా జారీ చేస్తారు.

పాస్పోర్ట్‌లో వ్యక్తిగత వివరాలతో పాటు ఎక్కడ, ఎప్పటి వరకు చెల్లుతుందో తదితర వివరాలుంటాయి. ఒక పాస్ పోర్ట్ అన్ని పేజీలు నిశితంగా చూస్తే ఏ ఏ దేశానికీ ఎప్పుడు వెళ్లారు అక్కడ నుండి ఎప్పుడు ఎక్కడికి వెళ్లారనే విషయాలు తెలుస్తాయి. ఒక్క మాటలో చెప్పాలంటే అన్ని విదేశీ యాత్రల సమాచార పుస్తకంగాను కనబడుతుంది. పాస్పోర్ట్‌లో వీసాల వివరాలు ఉంటాయి. ఆ వీసాలు ఏ దేశానికి చెందినవి, ఎక్కడ ఇచ్చారు, ఎప్పటి నుండి ఎప్పటి వరకు చెల్లుబాటులో ఉంటాయనే విషయాలుంటాయి. అమెరికా, ఆస్ట్రేలియా మొదలగు చాలా దేశాలకు వీసా ఉంటేనే గాని ఆ దేశంలో అడుగు పెట్టనివ్వరు. ఎవరైనా ప్రయత్నిస్తే అది పెద్ద దేశ ద్రోహంతో సమానం.

రాబోయే కొన్ని సంవత్సరాలలో మరింత పటిష్ఠంగా పాస్పోర్ట్ ఉండబోతోంది. నకిలీల నివారణకు, అక్రమ రవాణాను అరికట్టేందుకు ఎప్పటికప్పుడు అధునాతన సాంకేతికతను వినియోగిస్తుంటారు. ఛాయాచిత్రాలు, వేలి ముద్రలు, ఐరిస్ నమూనాలు, మైక్రోచిప్స్ మరియు బయోమెట్రిక్ డేటా ఎంబెడెడ్ కాబోతోంది. నిజానికి ఇప్పటికే మలేషియా దేశం ఈ సాంకేతికతలో ప్రథమ స్థానం సంపాదించేసింది. ఏ దేశస్థుడైనా మాతృ దేశం వీడి ఏ దేశంలో కాలిడినా ఎప్పుడూ పాస్పోర్ట్ వెంట ఉంచుకోవాలి.

- చామర్తి వెంకట రామకృష్ణ



అందమైన అడవులతో... చల్లని సముద్ర తీరాలతో... పచ్చని ప్రకృతి... విలక్షణమైన గిరిజన సంస్కృతిని సంతరించుకొని పర్యాటక ప్రదేశంగా పేరు తెచ్చుకుంది అండమాన్ నికోబార్. ముఖ్యంగా చారిత్రాత్మక స్వాతంత్ర్య పోరాట ఘట్టాలకు నిలయమీ ప్రాంతం. ఎన్నో అద్భుతాలున్న ఈ ప్రదేశాన్ని సందర్శించిన మా బృందాన్నికి ఎదురైన కొన్ని అనుభూతులు.

అండమాన్‌లో...

ఆ నాలుగు రోజ

పెద్దమ్మ నుంచి ఫోన్ వచ్చింది. 'మేం అండమాన్ వెళుతున్నాం... నువ్వు కూడా మాతో రావాలని' చెప్పడంతో... అండమాన్ యాత్ర ఖరారైంది. ఎప్పుడెప్పుడా అని ఎదురుచూస్తున్న మా ప్రయాణం రోజు రానే వచ్చింది. సికింద్రాబాద్ నుంచి చెన్నై వరకూ ట్రైన్‌లో వెళ్ళి... అక్కడి నుంచి విమానంలో బయలుదేరాం. మా అమ్మమ్మ, పెద్దనాన్న పెద్దమ్మ, చెల్లితో కలసి మొత్తం 20 మంది గ్రూపు అండమాన్ చేరాం.

అండమాన్ ఎంత సుందరమైన ప్రదేశమంటే దాని గురించి ఒక ఉదాహరణ చెబుతాను. మేం అండమాన్‌కు చెన్నై నుండి ఫ్లైట్‌లో వెళ్ళాం. చెన్నైలో ఫ్లైట్ నుంచి కిందికి చూసినప్పుడు ఇళ్లు ఎక్కువ... చెట్లు తక్కువగా కనిపించాయి. కానీ, అండమాన్‌కు చేరగానే చెట్లు చాలా ఎక్కువ... ఇళ్లు తక్కువగా కనిపించాయి. అంతా పచ్చదనమే. అండమాన్ రాజధాని అయిన పోర్ట్‌బ్లెయిర్‌లో ఏసీసీ హోటల్‌లో దిగాం. దిగీదిగగానే రెడీ అయి... 'నావల్ మెరైన్

మ్యూజియం' (సముద్రిక)కు, తర్వా
మ్యూజియం'కు వెళ్ళాం. అక్కడ స
గురించి ఎన్నో విషయాలు తెలుసు

అండమాన్ అనగానే అందరి
స్టాప్ అండమాన్ సెల్యులర్ జైలే.
సమరయోధులపై కేసులు పెట్టి ఈ
వారి కిరాతకత్వానికి, స్వాతంత్ర్య స
నిదర్శనమే ఈ సెల్యులర్ జైలు. జై
ఆకారంలో ఒక సెంట్రల్ టవర్ ఉ
కేంద్రంగా ఏడువైపులా మూడు అం
ఉండేవట. ప్రస్తుతం రెండువైపుల
మిగిలాయి. వీటిలో మొత్తం 698
ఖైదీలకు ఒక ఇనుప గిన్నె... ఒక వ
తినడానికి... మట్టి గిన్నె కాలకృత్యా
తుప్పు పట్టినా ఖైదీలు అందులోనే
పాయిజనింగ్ కూడా అయ్యేదట.
శిక్ష కూడా వేసేవారట.. అందుకని
భవంతి ముందూ వెనుకలను ఒక
వారికి కనబడకుండా నిర్మించారు.
కబ్జాలో మూడేళ్ల పాటు ఉంది. ఆ
హింసలు... అన్నేళ్ల బ్రిటిష్ వాళ్ళ
మాతో అన్నారు. 'ఇక్కడ కేవలం స
మాత్రమే ఉంచేవారా...? లేక దొం
మా గ్రూప్‌లోని ఒక అంకుల్ గైడ్‌న
వాళ్ళ దృష్టిలో దొంగలు. కానీ, మన
ఇచ్చిన సమాధానం నాకు ఎంతో స
ఖైదీలను కొడుతున్న దృశ్యాలు, వారి

దృశ్యాలు బొమ్మల ద్వారా తెలుసుకో

జైల్లో స్వాతం

జైలుతోపాటు సాయంకాలం జ
కచ్చితంగా చెప్పాలి. సెంట్రల్ టవర్
ప్రదేశం, ఇంకా జైలు నిర్మించక ము
మనకు జైలులో జరిగిన సంఘటన
చెబుతాయి. ఆ కాలంలో ఖైదీలు ఎ
వాళ్ళు ఎంత క్రూరంగా వ్యవహరిం
కట్టినట్టు వినిపిస్తారు. అవి వింటున్న
నిక్కబొడుచుకున్నాయి. ప్రముఖ జర
తన ప్రసంగంలో అండమాన్ జైలు
చెప్పారు. వీర్ సావర్కర్ తమ్ముడు
నుంచి బయటకు వెళ్ళిన తర్వాత కు

త 'జోనల్ ఆంథ్రోపాలిజికల్
ముద్ర జీవుల గురించి, గిరిజనుల
కున్నాం.
గుర్తొచ్చేది జైలు. మా తర్వాతి
బ్రిటిష్ వాళ్లు మన స్వాతంత్ర్య
జైలుకే పంపేవారు. బ్రిటిష్
మరయోధుల త్యాగానికి
లుకు మధ్యలో హెప్టాగాన్
టుంది. ఆ సెంట్రల్ టవర్
తస్తుల బిల్డింగ్‌లు గతంలో
మాత్రమే భవంతులు
సెల్‌లు ఉన్నాయి. జైలులో
ట్టి గిన్నె ఇచ్చేవాళ్లు. ఇనుప గిన్నె
కు వాడేవారు. ఇనుప గిన్నె
నాలి. దాంతో ఖైదీలకు ఫుడ్
మట్టి గిన్నె మలంతో నిండితే
దీలు మితంగా తినేవారట.
ంతి వారు ఇంకొక భవంతి
అండమాన్ జపాన్‌వారి
ూడేళ్లు జపాన్ వారు చేసిన
సలకు సమానమని గైడ్
తంత్ర్య సమరయోధులను
లను కూడా ఉంచేవారా?' అని
అడిగినప్పుడు... 'వాళ్లు బ్రిటిష్
హీరోలు' అంటూ ఆయన
ర్తినిచ్చింది. కొరడాలతో
తో వెట్టిచాకిరీ చేయించే

ష్టిలు

చ్చు.

త్యం...

గే లైట్ షో గురించి
అక్కడ భోజనం తయారుచేసే
దు నుంచీ ఉన్న రావి చెట్టు
గురించి ఆ లైట్ షోలో
మాట్లాడుకునేవారు... బ్రిటిష్
రో ఆ లైట్‌షోలో కళ్లకు
ప్పుడు నాకు రోమాలు
లిస్ట్ సాయినాథ్ ఇటీవల చేసిన
సావర్కర్ ఫలకం గురించి
ణేష్ దామోదర్ సావర్కర్ జైలు
డా గాంధీగారితో ఉద్యమాల్లో

పాల్గొన్నాడని, కానీ, వీర్ సావర్కర్ మాత్రం ఎలాంటి త్యాగం చేయలేదన్న నిజాన్ని గైడ్ మాతో చెప్పారు. అయితే, సాయంత్రం జరిగే లైట్ షోలో మాత్రం వినాయక్ దామోదర్ సావర్కర్ (వీర్ సావర్కర్) గురించి గొప్పగా చెప్పారు. అది నన్ను ఆశ్చర్యానికి గురిచేసింది.

కరెన్సీ నోటుపైనున్న దీవికి..

రెండవ రోజు నార్త్ బే ఐలాండ్‌కు వెళ్లాం. ఈ దీవిని మీరు 20 రూపాయల నోటు వెనుక చూడొచ్చు. పోర్ట్‌బ్లెయిర్ నుంచి నార్త్ బేకు షిప్‌లో వెళ్లాలి. మేము వెళ్ళిన షిప్ పేరు సోనియా. నార్త్ బే ఐలాండ్‌లో నేను స్కూబా డైవింగ్ చేశాను. స్కూబా డైవింగ్ అంటే సముద్రం లోపలికి తీసుకువెళ్ళి నీటి లోపలి జీవనాన్ని దగ్గర నుంచి చూపిస్తారు. దీనికి మనకు ఈత రావాల్సిన అవసరం లేదు. ప్రతి ఒక్కరికీ ఒక గైడ్ ఉంటాడు. అతను మనల్ని పట్టుకుని అన్నీ చూపిస్తాడు. సముద్రంలో రకరకాల పగడాలు, చేపలు, జెల్లీ ఫిష్, సముద్రపు పాము ఇంకా ఎన్నో చిన్న చిన్న చేపలను చూశాను. 'ఫైండింగ్ నెమో' అనే ఇంగ్లీషు మూవీలోని నెమో చేపను, దాని ఇల్లును చూడడం నాకు చాలా ఆసక్తిగా అనిపించింది. టీవీలలో, అక్వేరియంలలో చూసిన చేపలను... ప్రత్యక్షంగా వాటి మధ్యలోకి వెళ్లి చూడడం... ఆ అనుభూతిని ఎప్పటికీ మర్చిపోలేను. స్కూబా డైవింగ్‌తోపాటు... స్నోర్కెలింగ్, సీ వాకింగ్ కూడా అక్కడ చేయొచ్చు. స్నోర్కెలింగ్ ద్వారా సముద్రంపైనే ఉండి చేపలను చూడవచ్చు. మనతో వచ్చే గైడ్ చేపలకు బిస్కెట్ వేసినప్పుడు అవి మన దగ్గరకు వస్తాయి. అప్పుడు వాటిని చూడొచ్చు. సీ వాకింగ్ అంటే... సముద్రంలోపలకు వెళ్ళి సముద్రపు నేలపై నడవడం.

ఆ తర్వాత సోనియా షిప్ మమ్మల్ని రాస్ ఐలాండ్‌కు తీసుకువెళ్ళింది. రాస్ ఐలాండ్ బ్రిటిష్ వాళ్ళు ఆక్రమించిన మొదటి ఐలాండ్. ఈ దీవినే వాళ్ళు రాజధానిగా చేసుకొని అండమాన్ నికోబార్ దీవుల పరిపాలన సాగించారు. అక్కడ బ్రిటిష్ వారు నిర్మించిన చర్చి, బేకరీ, ఎలక్ట్రిసిటీ జనరేషన్ ప్లాంటు, వాటర్ డిస్టిలేషన్ ప్లాంటు, ఇంకా బ్రిటిష్ వారి స్విమ్మింగ్‌పూల్ ఉన్నాయి. అది అడవి కావడం వల్ల జింకలూ... నెమళ్లూ... మన మధ్యనే నడుస్తుంటాయి. అలా మా ట్రిప్ రెండో రోజు పూర్తయింది.

చెట్ల మధ్యగా పడవ ప్రయాణం

మూడవరోజు తెల్లవారుజామునే మూడున్నరకు బయలుదేరి అడవి గుండా వెళ్ళి కాన్వాయ్ ఎక్కాం. అడవిలో వెళ్ళే దారిలో గిరిజనులు కనిపించారు. నాగరిక ప్రపంచంతో వీరికి సంబంధంలేదు. వారికీ మనకి ఎంతో అంతరం ఉంది. ఆ కాన్వాయ్ మమ్మల్ని బార్తాంగ్ దీవిలో దింపింది. అక్కడ బురద మట్టి నీరు

ఉబికే బిలాన్ని (మడ్‌వాటర్ వొల్కనో) చూశాం. బార్తాంగ్ దీవి నుండి 20 నిమిషాల బోటు ప్రయాణ దూరంలో సున్నపు రాతి గుహలున్న ప్రదేశానికి వెళ్ళాం. అక్కడ చెట్ల మధ్య నుంచి బోటును తీసుకువెళ్ళిన దృశ్యం ఇంకా నా కళ్ళ ముందే వుంది. గుహలపైన వర్షం పడినప్పుడు చెట్లపై నుండి కిందకు వచ్చిన నీరు మరియు మట్టి కలిసి సున్నపురాయి తయారవుతుంది. అలా ఒక సంవత్సరానికి ఒక అంగుళం లైమ్ తయారువుతుందని గైడ్ చెప్పారు. అలా గుహల్లో జెల్లీ ఫిష్, గణేష్, మూడు ముక్కుల ఆకారంలో ఇంకా వివిధ ఆకారాల్ని సంతరించుకున్నాయి. ఈ మూడు ముక్కులను అక్కడి ప్రజలందరూ దేవుడిగా కొలుస్తారని గైడ్ చెప్పారు. అక్కడి నుంచి పోర్ట్‌బ్లెయిర్‌కు తిరిగివచ్చిన మేం హైదరాబాద్ హలీంకు భిన్నమైన రుచిలో ఉన్న హలీం తినడంతో మా మూడో రోజు పర్యటన పూర్తయింది.

నాలుగోరోజు షిప్‌లో రెండుగంటల ప్రయాణం తర్వాత హేవ్‌లాక్ దీవికి చేరాం. హేవ్‌లాక్ బీచ్‌లో నీరు చాలా స్వచ్ఛంగా ఉంది. నీటిలో కాళ్ళు పెడితే మన కాళ్ళు స్పష్టంగా కనిపిస్తాయి. బందరు బీచ్ మనల్ని దాని లోపలికి తోసుకుపోతుంది. ఇది మాత్రం మనల్ని బయటకు తోసేస్తోంది. మేం అక్కడకు చేరుకున్న రెండు గంటలకు వర్షం పడింది. ఇది చాలా సుందరమైన దృశ్యం. బీచ్‌కు వెళ్ళాలని నాలుగు రోజులుగా ఎదురుచూసిన మేం... చిటపట చినుకులు పడుతూ వుంటే... ఎంతో ఎంజాయ్ చేశాం.

- ఎం శ్వేత, బిటెక్ విద్యార్థి
సెల్: 8333040365

ఎంత ఖర్చు?

హైదరాబాద్ నుంచి కూడా విమానాలు ఉంటాయి. అంతేకాదు, వైజాగ్ నుంచి ఓడ ప్రయాణం కూడా ఉంటుంది. దీనికి రెండున్నర రోజులు పడుతుంది. విమానంలో అయితే మూడు గంటల్లో అక్కడికి చేరుకుంటాం. సికింద్రాబాద్ నుంచి చెన్నైకి (రైలు), అక్కడి నుంచి అండమాన్‌కు (విమానంలో) రానుపోను ఒక్కొక్కరికి 25 వేల వరకు అవుతుంది. అక్కడ తిరగడానికి, ఉండటానికి, భోజనాలకు (హోటల్) కలిపి నాలుగు లేదా ఐదు రోజులకు సుమారు రూ. 10 వేల వరకూ అవుతుంది. టూర్ ప్లాన్‌కు అనువైన సమయం మాత్రం శీతాకాలం నుంచి వేసవికాలం వరకు. సముద్రపు చల్లని గాలుల వల్ల వేసవి తాపం ఇక్కడ ఉండదు. కాబట్టి ఎక్కువమంది వేసవికాలంలోనే ప్లాన్ చేసుకుంటారు. అక్కడ ఫుడ్ మాత్రం స్పెషలే. ఎందుకంటే సముద్ర ప్రాంతం కాబట్టి సీ ఫుడ్ ఎక్కువగా దొరుకుతుంది. తాజా ట్యూనా చేపలు, పీతల కూర రుచి ఎంతో అద్భుతంగా ఉంటుంది. ఇక తాజా కొబ్బరి నీరు కావాల్సినంత...

నా నీడను వేరు చేసిందెవరు

దిక్పాలకులు
విధుల్లో నిమగ్నమయ్యారు
ఆకాశం మేఘాల్ని మల్లిస్తూ వుంది
భూగమనం రుతువుల్ని మారుస్తూ వుంది
నేలపై కూర్చొని మట్టి వాసనలు
ఆఘ్రాణిస్తున్నాను
రుతువు రుతువుకు మారే సౌరభం
నా మనసుకు చిరపరిచితమే
ఎవరో వచ్చి యీ స్థలం తనదన్నాడు
బల ప్రయోగం చేస్తున్నాడు
యాభై యేళ్ళ రికార్డు చూపి
ఇది నా స్వార్జితమన్నాను
ఎనభై వసంతాల దస్తావేజులు చూపి
ఇది మా పూర్వీకుల ఆస్తన్నాడు
రుతువలకందని కాలం మార్పులు
నేను తలపుల్ని నెమరేస్తున్నాను
శిశిరంలో చెట్టు మోడుల్ని చూస్తూ
హఠాత్తుగా ప్రవేశించిన ఆగంతుకులు
నన్ను కొన్నామంటూ పత్రాలు
ప్రదర్శించారు
నన్ను నేను అమ్ముకోలేదు
నన్నెవరూ కొనలేరన్నాను
ప్రత్యుత్తరం లేకుండా నన్ను పట్టుకెళ్ళారు!

శరదృతువులో వెండి మేఘాల్ని చూస్తూ
నా హృదయం గాల్లో తేలియాడుతూ
వుంది
ప్రచురిత రచనల్ని పరిశీలిస్తున్నాను
రచనలు నావే రచయితగా పేరు నాది కాదు
గ్రంథ చౌర్యమంటూ ఎలుగెత్తాను
ప్రత్యర్థులు తమ చేతిరాతలు చూపి
స్వకీయమంటూ వాదనకు దిగారు!
గ్రీష్మ రుతువు వెంటాడి
అందరినీ తరుముతూ వుంది
నేను నడుస్తున్నాను
ఆశ్చర్యంలో ముంచేస్తూ నా నీడ
నా వెంట రావటం లేదు
నేను నా నీడ ఒకటైనప్పుడు
నా నీడను వేరు చేసిందెవరు?
అన్నీ కోల్పోయిన నేను
ప్రభుత్వానికి విన్నవించడానికెళ్ళావు
నేను ఎనుకున్న ప్రతినిధి లేడు
నన్ను పాలించే నా ప్రభుత్వం లేదు
నా ప్రభుత్వం విదేశీ చేతిలో
పరాధీనమై వుంది....!

అడిగోపుల వెంకటరత్నమ్
సెల్ : 9848252946

సింహాలకూ శిక్షలు పడతాయి!

అవును
సింహాలకూ శిక్షలు పడతాయి
మనుషులు మాత్రం
నిర్దోషులుగా ఊరేగుతారు
చట్టం దృష్టిలో అందరూ సమానమే
అందులో సింహాలూ వుంటాయి
ఇకపై కుక్కలూ...నక్కలూ
పిల్లులూ....బల్లులూ వుండొచ్చు.
న్యాయం నల్లగా నవ్వుతోంది
కాకి రెక్క విప్పుకుంటోంది
విచక్షణ కోల్పోయిన మనుషుల
వికృత చేష్టలు చూసి
సిగ్గుతో ఉష్ట్ర పక్షి తల
మరింత దూర్చింది ఇసుకలోకి.
చీమా చీమా ఎందుక్కుట్టావంటే...
నా పుట్టలో వేలెడితే కుట్టనా మరన్నట్లు
నా అడ్డాలోకడుగు పెడితే
ఆహారగించనా అంటోందటా సింహం
సెల్ఫీషా కోసం జారిపడిన ఓ ఉల్ఫాగాడిని
కూడా
సెల్ఫీషా తినకుండా వదిలేశానే అంటోంది
ఆకలేస్తేగానీ హాని చేయని...
తోక తొక్కితే గానీ కాటేయని
జంతు స్వభావం మాదంటోంది
మానవాన్యాయం ముందు జంతు న్యాయం
సిగ్గుతో తలదించుకుంటోంది
శిక్షలేస్తే మార్పొస్తుందా జంతువుల్లోననే
ప్రశ్న మొలకెత్తుతోంది
తలలు తీసేసేవాళ్లు...తలపులనూ
కోసేసేవాళ్లు
కోట్లు మింగేసే వాళ్లు... దేశాన్ని
నమిలేసేవాళ్లు
శ్రమ దోపిడీగాళ్లు....లంచాల పాలెగాళ్లు
పచ్చని చెట్లని కూల్చేసేవాళ్లు
పూల మొక్కల్ని నరికేసేవాళ్లు
దగాకోర్లు.....ముఠాకోర్లు
చట్టం కళ్లు గప్పి జాలీగా తిరుగుతుంటే...
మానవత్వం మరిచిపోయి
జంతువుల్లా తూలుతుంటే
అవును...
జంతువులకు శిక్ష వేసి
చంకలు గుద్దుకుందాం
జంతువుల్లాంటి మనుషులతో
మరిన్ని అరణ్యాలను నిర్మిద్దాం..!!

- చిత్తలూరి
9133832246



దళిత్ ఫుడ్స్

గత నవంబర్‌లో కర్నాటకలోని ఓ పాఠశాలలో ఓ దళితుడు వంట చేశాడని వంద మంది విద్యార్థులు మధ్యాహ్న భోజనం చేయకుండా పెద్దలు అడ్డుకున్నారు. ఈ ఏట గణతంత్ర దినోత్సవం సందర్భంగా మధ్యప్రదేశ్‌లో మిఠాయిల్ని పంచితే వాటిని ఓ దళిత బాలుడు ముట్టుకున్నాడని కొందరు పెద్దలు తినలేదు. తినే ముద్ద దగ్గరా ఇంత తీవ్ర స్థాయిలో వివక్ష ఉంది. ఈ వివక్ష ముఖం మీద పిడిగుద్దు పడేలా చంద్రభాన్ ప్రసాద్ ఓ పని చేశాడు. ఏకంగా దళిత్ ఫుడ్స్ పేరిట ఆహార సంస్థను ప్రారంభించారు. వాటిని ఆన్‌లైన్‌లో విక్రయిస్తున్నారు. 'ఫర్ ష్యూర్, థింగ్స్ హియర్ ప్యూర్' (కచ్చితంగా, ఇక్కడవన్నీ స్వచ్ఛమే) అనే ట్యాగ్‌లైన్ తగిలించారు.

దళితుల్లో పారిశ్రామికవేత్తలున్నారు. కానీ ఆహారోత్పత్తి రంగాల్లో వారి జాడ అంతగా కనిపించదు. కారణం ఇంకా దేశాన్ని పట్టి పీడిస్తున్న కుల వివక్ష. వ్యాపారాలు సాగవని అటుగా ఎవరూ ధైర్యం చేయలేదు. దళిత్ ఇండియన్ చాంబర్ ఆఫ్ కామర్స్ (డిక్కీ)కి సలహాదారు అయిన చంద్రభాన్ ప్రసాద్‌ను ఈ విషయం కలచివేసింది. ఒకటి తర్వాత ఒకటి ప్రసార మాధ్యమాల్లో చక్కర్లు కొట్టిన పై రెండు ఘటనలు లాంటివి ఆయన మనసును తొలచివేశాయి. దళితుడు సాగు చేసి తిండి గింజల్నిస్తే ఏం కాలేదు కానీ వంట చేస్తే మింగుడు పడదా అంటూ ఆగ్రహం చెందారు. వంట కాదు ఏకంగా ఆహారోత్పత్తి సంస్థనే పెడతానంటూ దళిత్ ఫుడ్స్‌ను ప్రారంభించారు. వృత్తి రీత్యా జర్నలిస్టు, రాజకీయ విమర్శకులు అయిన ఆయన ఆ సామాజిక ప్రయోగాన్ని చేస్తానంటే భార్య మీరా సరోజ్ వెన్నుతట్టి ప్రోత్సహించారు. వ్యాపారంలో లాభనష్టాలు ఇక్కడ విషయం కాదు. ఆన్‌లైన్ ద్వారా అమ్మకాలు చేపట్టడానికి కారణం ఆ పదం జనాల్లోకి వెళ్లాలనేది ప్రధానోద్దేశం. దీన్నో సామాజిక ప్రయోగంగా చేపట్టారు ప్రసాద్. ఇది సంచలనమైంది. వివక్ష తీవ్రతను పట్టి చూపింది. ఇప్పటి వరకు ఒకటో అరో కొందరు దళితులు ఫుడ్ ప్రాసెసింగ్ పరిశ్రమలో కొనసాగుతున్నా ఎవరూ కూడా తామెవరో తెలీకుండా వ్యాపారాలు చేస్తున్నారు. అది కూడా ప్రసాద్‌కు నచ్చలేదు. అందుకే దళిత్ ఉత్పత్తులకు బ్రాండింగ్ చేపట్టారు. నేరుగా మార్కెట్‌లోకి ఆ పేరిటే ప్రవేశించారు. అగ్ర వర్ణాల పేరిట ఎన్నో ఆహారోత్పత్తుల్ని బ్రాండింగ్ చేస్తుండటం, వాటికి ప్రత్యేక విలువను ఆపాదించేయడం మార్కెట్‌లో చూస్తున్న విషయమే. సాంబార్ పొడి నుంచి మసాలా దినుసుల వరకు ఏదో ఒక వర్గం వారిదంటూ అది చాలా ప్రత్యేకమంటూ లేబుళ్లు అతికించి మరీ ప్రచారం చేసుకుంటున్నారు. ప్రసాద్‌కు ముందే బెంగళూర్‌కు చెందిన దళిత వ్యాపారవేత్త రాజా నాయక్ అక్కడ ఓ ప్యాకేజ్డ్ వాటర్ యూనిట్‌ను నెలకొల్పాడు. తన తల్లిదండ్రులకు నీటి బావి దగ్గర ఎదురైన అవమానాలు ఆయనపై బలమైన ప్రభావాన్ని చూపాయి. అందుకే అదే నీటిని ఎంచుకున్నాడు. ప్రసాద్ మాత్రం కేవలం వ్యాపారాల్లో ప్రవేశించడమే కాదు వారి అస్తిత్వాన్ని గౌరవంగా చాటుకోవాలని ప్రయత్నిస్తున్నారు. ఢిల్లీలో ప్రారంభమైన ఆయన ప్రయోగం దేశ నలుమూలలకు తీసుకెళ్లాలని తోటి పారిశ్రామికవేత్తలను కోరుతున్నారు. వెబ్‌సైట్ ద్వారా ప్రస్తుతం అమ్మకాలు జరుగుతున్నాయి. కిరాణా కొట్ల వరకు చేర్చే బాధ్యతను వినియోగదారులకు విడిచిపెట్టారు. ఈ దళిత్ ఫుడ్స్‌కు మరో ప్రత్యేకత ఉంది. వీటిలో కృత్రిమ రంగులు, ప్రిజర్వేటివ్స్ వాడరు. మరెలా నిల్వ ఉండగలవని ప్రశ్నిస్తే.. మన అమ్మమ్మలకు సోడియం బెంజోట్‌లు, ఇతర ఆమ్లాల వాడకం గురించి తెలుసా? వాళ్లు పట్టిన పచ్చళ్లు చక్కగా ఏళ్ల పాటు నిల్వ ఉంటున్నాయి కదా అని నవ్వుతారు. ముక్కలు కోసిన దగ్గర నుంచి ఊరబెట్టే వరకు ప్రతి దశలోను కొన్ని జాగ్రత్తలు తీసుకోవడం వల్ల నిల్వ ఉండే కాలాన్ని పెంచొచ్చని శాస్త్రీయంగా వివరాలు అందిస్తారు. మామిడి ముక్కల పచ్చడి గురించి ప్రసాద్ చక్కగా వివరిస్తారు. వారి సామాజిక వర్గం పేదరికంలో కొట్టుమిట్టాడుతుందని అందుకే చపాతీల్లో ఆ పచ్చడిని కూరలా వాడతారని అంటారు. అందుకేనేమో పచ్చడికి కూరని మించిన రుచిని తేగలరని ముచ్చట పడిపోతారు. ఆ ఊరగాయ రుచిని ఆస్వాదించాలంటే దళిత్ ఫుడ్స్ అవకాశమిస్తుందని ఊరిస్తారు.

- జే

- జాతి వివక్షపై పోరాడిన నెల్సన్ మండేలా 67 ఏళ్ల పాటు మానవాళికి అందించిన సేవలకు గాను ఏటా ఆయన పుట్టిన రోజు జులై 18న 67 నిమిషాల్ని ప్రపంచం సేవకు అంకితం చేస్తుంది.

- 2012లో ఆధారాలు దొరికిన పురాతన కాలానికి చెందిన ఓ వడ్రంగి పిట్టకు ఆయన పేరు పెట్టారు. ఆస్ట్రాలోపికస్ నెల్సన్‌మండేలై దాని పేరు. 1973లో లీడ్స్ విశ్వవిద్యాలయం ఓ పరమాణు కణానికి మండేలా పర్టికల్ అని పేరు పెట్టారు.

- ఈ నల్లజాతి సూరీడి పూర్తిపేరు రోలిహ్లాహ్లా దలీభూంగా మండేలా. రోలిహ్లాహ్లా అంటే ట్రబుల్‌మేకర్ అని అర్థం. అయితే పాఠశాల అధ్యాపకురాలు ఆయన పేరును నెల్సన్‌గా పెట్టారు. 1920లో వలస పాలకులు, అధికారులు తేలికగా పలికేందుకు ఆఫ్రికా తెగల వారికి ఇంగ్లీష్‌వారి పేరు పెట్టేవాళ్లు. స్థానిక తెగలవాళ్లు ఆయన్ను మదీబా అని పిలుచుకుంటారు.

- అహింసా విధానానికి మారినప్పటికీ మండేలాను 2008 వరకు అంటే ఆయనకు 89 ఏళ్లు వచ్చినా ఆయన పేరును అమెరికా తన టెర్రర్ వాచ్ లిస్ట్‌లో ఉంచింది.



తెలుసా

67 నిమిషాలు...

(అంతర్జాతీయ మండేలా దినోత్సవం సందర్భంగా...)

- మండేలా ఓ ఆల్‌రౌండర్. పాపులర్ గేమ్స్ అన్నింటిలో దిట్ట. ఓ రంగస్థల బృందంతో కలిసి ప్రదర్శనలు కూడా ఇచ్చేవారు. పాశ్చాత్య బాల్ రూమ్ డ్యాన్స్ కూడా బాగా వచ్చు.

- మారు వేషాల్లో తప్పించుకుని తిరగడంలో దిట్ట. చాఫర్ (ఉన్నత శ్రేణి వర్గాల కార్ డ్రైవర్)గా శత్రువులకు చిక్కకుండా దేశమంతా తిరిగి రహస్య సభలు, సమావేశాల్లో పాల్గొనేవారు.

- 27 ఏళ్ల జైలు జీవితాన్ని తొలుత రాబెన్ దీవిలో తర్వాత పోల్స్‌మూర్ కారాగారం, విక్టర్ వెర్స్టర్ కారాగారాల్లో గడిపారు. 1990లో ఆయన స్వేచ్ఛను పొందారు.

- తనకు ప్రేరణనిచ్చిన ఎర్నెస్ట్ హెన్లే రచించిన 'ఇన్విక్టస్' పద్యాన్ని ఆయన తోటి ఖైదీల వద్ద పఠించేవారు.

- 1962లో కార్మికులతో స్ట్రైక్ చేయించిన కారణంతో తొలిసారి అరెస్టయ్యారు.

- ఆయన ఆత్మకథ 'లాంగ్ వాక్ టు ఫ్రీడమ్'లో ఆయన పోలీసుల నుంచి తప్పించుకున్న విధానాన్ని రాసుకొస్తూ తనను తాను నిశాచరిగా పేర్కొన్నారు. చీకట్లలో కలిసిపోతూ ఆయన కార్యాచరణ నిర్వర్తించేవారు. అలాగే బాక్సింగ్ అంటే ఇష్టమని చెప్పారు కానీ అందులో హింసను మాత్రం తిరస్కరించారు. స్వీయ రక్షణకు శరీరాన్ని ఎలా కదిలిస్తుంటారో, ఎప్పుడు దాడి చేసి వెనక్కు మళ్లుతారో, ఆటలో ఎప్పుడూ వేగాన్ని పెంచుతారోననే శాస్త్రీయ అంశాల్ని పరిశీలించేవారు.

- విచారణ సమయంలో ఆయన ఇచ్చిన ఓ ప్రసంగం 'ఐయామ్ ప్రిపేర్డ్ టు డై' (నేను మరణానికి సిద్ధమయ్యాను) ప్రపంచాన్ని కదిలించింది. ప్రపంచ అద్భుత ఉపన్యాసాల్లో అదొకటిగా రికార్డయ్యింది.

- మండేలా రాజకుటుంబంలో జన్మించాడు. ఆయన తాతయ్య దక్షిణాఫ్రికాకు చెందిన తూర్పు కేప్ ప్రావిన్స్‌ను పాలించారు. తండ్రి స్థానిక తెగ పెద్దలకు నాయకుడిగా వ్యవహరించారు.



క థ

సొంతిల్లు

- సునీత ఆరిమిల్లి
9490643391

శీతాకాల ఉదయం. చలిగా వుంది. సుజాత వాళ్ళది కొత్త ఇల్లు. వారం రోజులయ్యింది గృహప్రవేశం చేసి. ఆ రోజు మొదటి ఆదివారం. ఈ వారం రోజులుగా ఇంటి పనులతో అలసిపోయిన సుజాతకు ఆదివారం నాటికి కానీ ప్రశాంతత చిక్కలేదు. బాల్కనీలో కూర్చుని కాఫీ తాగుతూ బెడ్ రూం వైపు చూస్తూ 'వంశీ... వంశీ' అని పిలిచింది.

"ఏమిటీ అమ్మగారి ముఖం చాలా ప్రశాంతంగా, సంతోషంగా కన్పిస్తుంది" అంటూ బెడ్‌రూంలోంచి సుజాత భర్త వంశీ బాల్కనీలోకి వచ్చాడు.

"అవును వంశీ! చాలా రోజుల తరువాత సంతోషంగా, హాయిగా అన్పిస్తుంది సొంతింట్లో ." అంటూ వంశీకి కాఫీ అందించింది.

"అవును నిజమే కదూ" అని, కాఫీ తాగుతూ టీపాయ్ మీదున్న పేపర్ తీసుకుని చదవడంలో నిమగ్నమయ్యాడు.

సుజాత మెల్లగా గతంలోకి వెళ్లింది. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం రెండు ముక్కలయ్యింది. ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రెండు రాష్ట్రాలయ్యాయి. ఉద్యోగాల రీత్యా చాలామంది కొత్త రాజధాని అమరావతికి తరలి వచ్చారు. సుజాత కుటుంబం కూడా విజయవాడకు చేరింది. రాజధాని ప్రాంతానికి దగ్గర్లోని ఉండవల్లిలో ఒక ఇంట్లో మొదటి అంతస్తులో అద్దెకు దిగారు. కింద ఓనర్ వాళ్ళు ఉంటారు. అద్దెకు దిగిన రోజు నుండి జరిగిన ఘటనలు ఒక్కొక్కటి సుజాత గుర్తు చేసుకోసాగింది.

అద్దె ఇంట్లోకి సామానుతో దిగిన రోజు ఇల్లు సర్దుకోవడంలో మునిగిపోయారు సుజాతా వంశీలు. వంశీకి తెలుగు సాహిత్యం అంటే అభిమానం. తన చుట్టూ ఎప్పుడూ పుస్తకాలు ఉండాల్సిందే. వంశీ పుస్తకాలు సర్దడంలో, సుజాత వంటగది సర్దుకోవడంలో మునిగిపోయి వున్నారు. ఇక ఎనభై ఏళ్ళ అత్తగారు సత్యవతమ్మ తన గదిలో సామాన్లు సర్దుకుంటోంది. మనవడు ఉదయ్ నాన్నమ్మకు సర్దడంలో సహాయపడుతున్నాడు.

ఇంతలో "ఏవండి... ఏవండి...." అన్న కేకలకి అందరూ పని ఆపేసి ఒక్క ఉదుటున బయటికి వచ్చారు.

"ఏమిటి అన్నీ బయటే పెట్టారు ఇంకా

సర్దుకోలేదా" అంటూ ఇంటి ఓనరు శివమ్మ గారు ఎదురుగా కనిపించారు.

సుజాత నెమ్మదిగా "ఇంకా లేదండి ఉదయమే కదా వచ్చింది సర్దుకుంటాం" అంటూ అక్కడే వున్న కుర్చీ వేసింది కూర్చోమని.

"లేదు లేదు వెళ్తాను. మీరు ఎంత వరకు సర్దుకున్నారో చూద్దామని వచ్చాను. మీరు ఇంటికి

మేకులు కొట్టి రంధ్రాలు అవీ చేయవద్దు" అంటూ ఎలా వచ్చిందో అలా రయ్యిమంటూ వెళ్ళిపోయింది.

సుజాత నెమ్మదిగా వంటగదిలోకి వచ్చి వంట పూర్తి చేసి, భోజనం చేసి, అలసిపోయి వున్నారేమో తొందరగా నిద్రపోయారు.

♦♦♦

సాయంత్రం పూట వంటగదిలో ట్యాప్ బాగా లీకవడం చూసి " పైపు నుండి నీళ్లు కారిపోతున్నాయి వంశీ" అంది సుజాత.

"అవునా ఓనర్‌గార్కి చెప్పు ఏదైనా చేస్తారు" అన్నాడు వంశీ.

ఈలోగా "ఏవండి... ఏవండి.." అంటూ పిలుపు.

బయటికి వచ్చిన సుజాత ఇంటి ఓనరమ్మను చూసి "మీరా! ఇప్పుడే అనుకుంటున్నాము. ఇక్కడ కిచెన్‌లో నీళ్ళు లీక్ అవుతున్నాయండి కాస్తా చూస్తారా" అంది.

"నీళ్ళు లీక్ అవుతున్నాయా? సరే చూద్దాం లెండి. అన్నం మెతుకులు, టీ పొడి మోరీలో వేయవద్దు. పక్కన ఖాళీస్థలం ఉంది కదా అక్కడకు విసిరేయండి. చెత్త కూడా ఇక్కడ వేయొద్దు. రెండు వీధుల అవతల డస్ట్‌బిన్ ఉంది అక్కడ పడేసిరావాలి. ఈ మెట్లు మీరే తుడవాలి. బయటకు వెళ్ళేటప్పుడు గేటు తీసి మళ్ళీ వేయాలి. వదిలేయకూడదు. బయట గేటు దగ్గర అన్ని పోర్షన్ల వారు నెలకి ఒకరు చొప్పున తుడిచి ముగ్గు వేయాలి. మీరు చేయలేకపోతే పనమ్మాయికి ఒక బకెట్, చాక్‌పీస్ డబ్బా, ఒక చీపురు ఇస్తే అదే చేసి వెళుతుంది. దానికి మీరు కొంత డబ్బులు ఇవ్వాలి." అంటూ కొత్తగా కంపెనీలో చేరిన ఉద్యోగులకు పనులు పురమాయించే సూపర్‌వైజర్‌లా గడగడ నిబంధనలన్నీ చెప్పేసింది శివమ్మ. నిజానికి ఇల్లు చూసుకోవడానికి వచ్చినప్పుడు వంశీకి ఇవన్నీ చెప్పలేదు. తీరా దిగిన తర్వాత ఈ షరతులు వింటుంటే చిరాకేసింది సుజాతకు.

నీరసంగా "సరే" అంది సుజాత. ఇక వచ్చిన పని అయిపోయిందనుకుందేమో ఇంటావిడ వెళ్ళిపోయింది.

సుజాత నీరసంగా లోపలికి వచ్చింది. మనసులో ఏదో అలజడి మొదలైంది. "వంశీ విన్నావా మన ఓనర్‌గారి మాటలు".

"ఆఁ విన్నాను. నువ్వు బకెట్, చీపురు పట్టుకుని ఈ మెట్లు దిగి ఎక్కి చేస్తే ఎప్పుడో పడతావ్. దాంతో లేనిపోనిది హాస్పటల్స్ చుట్టూ తిరగాలి. అవేమీ పెట్టుకోవద్దు. ఆవిడ చెప్పినవేవో తెప్పించి ఇచ్చేయ్ ఆ పనిమనిషికి" అన్నాడు.

♦♦♦

ఆ మర్రోజు మధ్యాహ్నాం "ఏం చేస్తున్నారు అత్తా కోడళ్ళు" అంటూ శివమ్మ వచ్చింది.

లోపల చదువుకుంటున్న సత్యవతమ్మ గారు బయటికి వచ్చి ఏం లేదు. "రండి కూర్చోండి" అంది.

సుజాత కూడా "రండి లోపలికి" అంది.

సోఫాలో కూర్చుంటూ "ఆఁ ఏం కూర చేసారు" అనడిగి సమాధానం కోసం ఆగకుండానే "ఈ ఇల్లు నా కష్టంతో కట్టాను. ఇది మొత్తం నా స్వంతం. నన్ను పెంచుకున్న అమ్మ ఈ స్థలం కొనిచ్చింది. నేను కష్టపడి పనిచేసి ఈ ఇల్లు కట్టాను. ఇదంతా నాదే" అంటూ చెప్పడం మొదలుపెట్టింది.

"అంటే మిమ్మల్ని వేరే ఆవిడ పెంచుకుందా" అడిగింది సుజాత.

"అవును. మా అమ్మ మమ్మల్ని అస్సలు చూడదు. నన్ను పెంచుకున్న తల్లి బాగా చూసుకునేది" అంది శివమ్మ

"చూసుకునేది అంటున్నారు ఆవిడ ఇప్పుడు.....లేరా"? అంది సుజాత.

"లేదు చనిపోయింది." అని "అవును! మీరు వెంట్రుకలు ఎక్కడ వేస్తారు" అని అసలు విషయంలోకి దిగింది శివమ్మ.

"ఏమిటి అంటున్నారు?" సుజాత అర్థం కాక మళ్ళీ అడిగింది.

"వెంట్రుకలు తలదువ్వుకున్నాక ఎక్కడ వేస్తారు?" అంది శివమ్మ మళ్ళీ.

"ఎక్కడ వేస్తాం. చెత్తలో వేస్తాం." అంది సుజాత

"అలా చేయకండి. వెంట్రుకల్ని ఒక కవరులో పెట్టి దాయండి. బుడగల వాళ్ళు వస్తారు. పిన్నీసులు అవి తీసుకోవచ్చు." అంది.

కాని సుజాత మనసులో ఏదో ఒక అనుమానం తలెత్తింది. ఈవిడ వెంట్రుకల గురించి ఇంతలా చెప్పాలా ఒకవేళ ఎక్కడబడితే అక్కడ పడేస్తామని ఇలా చెప్తుందా అనుకుంది. సత్యవతమ్మగారికి బాగా బుర్రలోకి ఎక్కినట్టుంది. అప్పటి నుండి రాలిన తన జుట్టు వెంట్రుకలు ఒక కవరులో దాయడం మొదలుపెట్టింది.

♦♦♦

ఒకరోజు బట్టలు ఉతుకుదామని సత్యవతమ్మగారి చీరలు వాషింగ్‌మెషిన్‌లో వేసి గంజి పెట్టి ఆరేసింది సుజాత. సత్యవతమ్మగారు కింద ఓనరుగారి ఇంటికి వెళ్ళింది. కాసేపటికి ముఖం వేలాడేసుకుని వచ్చింది.

ఏమైంది అలా వున్నారు అంది సుజాత.

"అమ్మాయ్ ! కింద ఓనరు గారు ఏంటి నీళ్ళన్నీ అవగొట్టేశారా? అన్ని చీరలు ఆరేశారు. తొమ్మిది చీరలు వున్నాయి. అమ్మో అన్ని చీరలు విప్పేసావా? అని అంది. కాదమ్మా వారానికి ఒకసారి గంజిపెట్టి ఆరేస్తుంది అన్నాను. అయినా గాని ఎన్ని నీళ్ళు అయిపోయాయో అంది. అద్దె ఇంట్లో వుంటే స్నానాలు కూడా సరిగ్గా చేయకూడదా అంటూ" ముఖం చిరాకుగా పెట్టి చెప్పింది సత్యవతమ్మ కోడలితో. "తొమ్మిది చీరలు అని లెక్కపెట్టింది" అని మూలుక్కుంటూ లోపలికి వెళ్ళిపోయింది సత్యవతమ్మ గారు. సుజాతకు అత్తగారు చెప్పిన తీరుకు నవ్వు వచ్చింది.

రెండురోజుల తరువాత మధ్యాహ్నాం తన కోడలిని వెంటబెట్టుకుని వచ్చి "ఏం చేస్తున్నారండి ఇందాకట్నించి శబ్దాలు విన్పిస్తున్నాయి. బర్ర బర్ర మని ఒకటే మోత..." అంది శివమ్మ.

"ఏం శబ్దాలు చెయ్యడం లేదే. మా ఇంట్లో ఏమైనా చిన్న పిల్లలు వున్నారా ఏమిటి?" అంది సుజాత.

"కుర్చీలనుకుంటా ఒకటే సౌండ్ అండీ. అసలు రాత్రిపూట పదకొండు గంటలకు కూడా శబ్దాలు వస్తున్నాయి. అస్సలు ఏం చేస్తున్నారు" అని అడిగింది శివమ్మ.

"కుర్చీలా...కూర్చున్నప్పుడు అటూ ఇటూ జరుపుతూ ఉంటాం. అవే మీకు విన్పించాయా" అంది సుజాత.

"మీనా నువ్వు చెప్పు. శబ్దాలు బాగా వస్తున్నాయి కదా" అంది కోడలితో

"అవును ఫుల్‌గా వస్తున్నాయి" అంది ఆ అమ్మాయి. ముఖంలో ఎటువంటి భావం లేకుండా.

ఇదెక్కడి గొడవరా దేవుడా అని మనసులో అనుకుంది సుజాత.

♦♦♦

మధ్యాహ్నాం వంశీ భోజనానికి వచ్చినప్పుడు "కుర్చీల శబ్దాలు వస్తున్నాయట అర్థరాత్రి పదకొండు గంటలకు. సౌండ్‌లు బాగా చేస్తున్నామని వాళ్ళ కోడల్ని సాక్ష్యంగా తీసుకొచ్చి మరీ చెప్పింది ఓనరమ్మ" అని అంది సుజాత.

'కుర్చీల శబ్దాలు ఏంటి సుజీ. రాత్రిపూట మనం నిద్రపోకుండా కుర్చీలు గట్రా లాగుతూ కూర్చున్నామనుకుంటుంది కాబోలు" అని విసుక్కున్నాడు వంశీ.

"ఏం చేద్దాం. ఈ కుర్చీల కింద ఏదైనా మెత్తనిది శబ్దం రాకుండా వేద్దామా. ఆ! పట్టా ఉంది కదా అది వేద్దామా?. లేకపోతే కార్పెట్ ఒకటి కొని తెచ్చి వేయాలి. రేపు మళ్ళీ వస్తుంది ఏవండీ.... ఏవండీ..... అంటూ" శివమ్మను అనుకరించింది సుజాత.

"సరే ఏదో ఒకటి చెయ్యి" అని భోజనం పూర్తిచేసి ఆఫీసుకు వెళ్ళిపోయాడు వంశీ.

♦♦♦

పొద్దునే ఎవరివో అరుపులు నిద్దట్లోకి విన్పిస్తున్నాయి సుజాత టైం చూసింది. ఆరు గంటలయ్యింది. బయటికి వచ్చి చూసేటప్పటికి గచ్చుమీద తెల్లగా ఉన్నదాన్ని కాలితో రుద్దుతూ, పైకి చూస్తూ పక్క పోర్షను వాళ్ళని తిట్టిపోస్తూ కనపడింది శివమ్మ.

విషయం కొద్దిసేపటికి మెల్లగా అర్థం అయింది సుజాతకి. పక్క పోర్షను అతను పేస్ట్ తెచ్చి చూపిస్తున్నాడు. "చూడండి! మా పేస్ట్ నీలిరంగుది.

సరిగా తెలుసుకోకుండా 'పైనించి పేస్ట్ వేస్తారా' అని మమ్మల్ని అంటున్నారు. మేము మీరు వచ్చి బెల్ కొట్టిన శబ్దానికే లేచాము. ఇదెక్కడి గొడవండి మాకు" అంటూ అతను చాలా గట్టిగా అరుస్తున్నాడు. అక్కడ చూస్తే ఏదో పక్షి రెట్ట వేసినట్టుంది.

"ఎప్పుడూ ఏదో ఒకటి కింద వేస్తూనే వుంటారు, నీళ్ళు పోస్తారు. చేసింది తప్పు, పైగా అరుస్తున్నావ్. అయినా మీరు ఇల్లు ఖాళీ చేసేయండి" కోపంగా అంది శివమ్మ.

"చేసేస్తాం ఓ...... పెద్ద ఇల్లు. ఈ ఊళ్లో నీకే వుంది ఇల్లు" అంటూ కోపంగా వెళ్ళిపోయాడు అతను.

మధ్యాహ్నం "ఏవండీ....ఏవండీ..." అన్న పిలుపు విని "అమ్మో ఇంటావిడ వస్తుంది ఏం తలనొప్పి తెస్తుందో" అని మనసులో అనుకుంటూ "ఏంటండీ" అంటూ బయటకు వచ్చింది సుజాత.

"కింద నీళ్ళు పడుతున్నాయి. మీరు కానీ పోస్తున్నారా?" కింద నుంచి అరుస్తూ అడిగింది శివమ్మ.

"నేను నీళ్ళు పోస్తున్నానా? లేదే. అయినా ఇక్కడంతా ఎండకు ఎండిపోయి వుంది. అసలు తడే లేదు. నీళ్ళు ఎలా వస్తున్నాయి. కిందకి?" అంది సుజాత.

"ఏమో చుక్కలు చుక్కలుగా పడుతున్నాయి" అంటూ మళ్ళీ రయ్యిమని లోపలికి వెళ్ళిపోయింది.

♦♦♦

ఒకరోజు ఉదయం కొబ్బరి చట్నీ చేద్దామని కొబ్బరికాయ కొడుతుంది సుజాత. కిందనుంచి..... ఓయ్.......ఓయ్.... ఎవరు........ ఏంటీ ఆ శబ్దాలు ఏం కొడుతున్నారు? అని అరుచుకుంటూ పరిగెత్తుకుంటూ బయటకు వచ్చి పైకి చూసింది శివమ్మ.

"కొబ్బరికాయండి" అంది సుజాత

"కొబ్బరికాయ అక్కడ కొట్టొద్దు. ఏదైనా సుత్తి తీసుకుని కిందకు వెళ్ళి కొట్టండి అంది."

సుజాత ఆశ్చర్యంగా చూసింది. నోట్లోంచి మాట రాలేదు. అది రెండంతస్తుల బిల్డింగ్. మొదటి అంతస్తులో సుజాత వాళ్ళు ఉంటే. ఆ పోర్షను కింద ఓనరమ్మ కుటుంబం ఉంటుంది. ఏం చిన్న శబ్దం చేసినా వారికి వినపడుతుంది. కొబ్బరి కాయకొడితేనే భవనం కూలిపోతుందేమోనన్నంత గొడవ చేసింది శివమ్మ. సుజాత, వంశీలకు శివమ్మ ధోరణి కంటి మీద కునుకు లేకుండా చేస్తుంది.

రోజులు గడుస్తున్నాయి. ఇలాగే ప్రతిరోజు ఏదో ఒకటి ఆవిడతో గొడవ జరుగుతుంది.

ఒకరోజు సుజాత వంటగదిలో శుభ్రం చేస్తోంది. కత్తిపీటకి ఏదో దుమ్ము కనిపిస్తే దానిని తీసుకొచ్చి బయటికి తెచ్చి బాల్కనీలో కింద గచ్చుమీద కొట్టింది.

అంతే బాంబు పేలినట్లు "ఎవరు కొట్టేది, అసలు వీళ్ళు కుదురుగా వుండరు, ఎప్పుడూ ఏదో ఒకటి కొడుతూనే వుంటారు" అని అరుస్తోంది శివమ్మ కింద నుండి. సుజాత వినిపించుకోకుండా లోపలికి వచ్చేసింది.

సుజాత దగ్గరికి మధ్యాహ్నం శివమ్మ వచ్చింది. "పొద్దున్న ఏం కొట్టారు. కొబ్బరికాయలు కొట్టారా" అంది.

"లేదే ఏం" అనడిగింది సుజాత.

"పొద్దున్న చాలా పెద్ద సౌండ్ వచ్చింది. అస్సలు ఆ సౌండ్ ఏంటి?" అంది శివమ్మ.

"ఏం సౌండ్ వచ్చిందండి! పొద్దున్న కత్తిపీట దులుపుతూ ఒక్కసారి కింద కొట్టాను. అది కొడవలికి ఎక్కువ, కత్తిపీటకి తక్కువగా వుంటుంది, చూడండి ! ఎంత చిన్నగా వుందో ఇది గట్టిగా కొడితే



విరిగిపోతుంది. ఇది మీకు అంత సౌండ్ వచ్చిందా" కోపంగా అంది సుజాత.

అంతే అది వదిలేసి, బట్టలు ఉతికే స్థలం దగ్గరికి వెళ్ళి "ఈ పైపు ఎందుకు పెట్టారు" అంది.

"ఏంలేదు బకెట్‌లో నీళ్ళు పడేటప్పుడు సౌండ్ వస్తుంది. మా అబ్బాయి రాత్రి డ్యూటీ చేసి వస్తాడు. నిద్రకు డిస్టర్బ్ అవుతుందని సౌండ్ రాకుండా వాషింగ్‌మెషిన్ పైపు అలా పెట్టాను" అంది సుజాత.

"ఇది తీసేయండి" అంది

"ఎందుకు..." అనడిగింది సుజాత.

"తీసేయండి అంతే....." రెట్టించింది శివమ్మ.

"అసలు దీనితో సమస్య ఏంటి" అంది సుజాత.

"సమస్య.... లేదు ... ఏమీ లేదు... తీసేయండి అన్నాను. తీసేయండి అంతే.... అంది" శివమ్మ దెబ్బలాడినట్టు.

ఇదేం ఖర్మరా దేవుడా! వచ్చి వచ్చి ఇలాంటి కొంపలో పడ్డాము అని మనసులో అనుకుంది సుజాత. సాయంత్రం వంశీ వచ్చిన తరువాత ఇక్కడికి వచ్చినప్పటి నుంచి ఎన్ని సమస్యల్ని ఎదుర్కొంటున్నారో ఒక్కసారి గుర్తు చేసుకున్నారు. ఇక ఇక్కడ మనం ఉండలేము. ఆవిడ దాటికి మనం తట్టుకోలేము. వేరే ఇల్లు చూసుకుందామని నిర్ణయించుకున్నారు.

"మనం ఎలాగూ ఇక్కడ కొంత స్థలం తీసుకుందామని అనుకుంటున్నాము కదా! లోను తీసుకుని ఇల్లు కట్టుకుందాము. ఈలోగా ఏదైనా వేరే ఇల్లు అద్దెకు చూసుకుందాము" అన్నాడు వంశీ.

"సుజీ ! మనం ఇల్లు కట్టుకున్నాక నువ్వు కూడా ఈ శివమ్మలా తయారవవు కదా!" అన్నాడు సరదాగా వంశీ.

"ఏయ్... వంశీ నేను ఇల్లు కట్టుకునేది అద్దెకు ఇవ్వడానికి కాదు. మనం ఉండడానికి" అంది వెంటనే సుజాత.

♦♦♦

అడ్వాన్స్ ఇచ్చిన రెండు నెలలు పూర్తి కాకుండానే సుజాత కుటుంబం ఇల్లు మారిపోయింది. శివమ్మ ఇంటి వీధిలో చివరి బిల్డింగులోని ఒక పోర్షనులోనే దిగారు. ఆ బిల్డింగుకు ఆనుకుని ఖాళీగా ఉన్న ఒక స్థలం గమనించారు. వాకబు చేశారు. అది కొత్తగా దిగిన భవనం యజమానిదేనట. ఆయన అమ్ముతాననడం, వంశీ కొనడం జరిగిపోయింది. చిన్నగా ఒక ఇల్లు కట్టుకోవడం దానిలోకి వాళ్ళు మారిపోవడం తొందరగానే జరిగిపోయాయి.

"హలో మేడమ్..... హలో....... హలో...... అయ్యబాబోయ్ ఈ లోకంలో లేదు ...సుజీ...." వంశీ అరుస్తున్నాడు.

"ఒక్కసారిగా ఉలిక్కిపడి గతంలో నుండి

బయటికి వచ్చింది సుజాత 'ఏవిటి వంశీ'....

"ఫ్లాష్‌బ్యాక్‌లోకి వెళ్ళిపోయావా సుజీ" అన్నాడు వంశీ.

"అవును వంశీ. నిజంగా మనం అద్దెకు వున్న రోజులు గుర్తొస్తుంటే నాకు ఇప్పటికీ అమ్మో అన్పిస్తుంది."

"ఏంటి తల్లీ! సొంతింట్లోకి వచ్చాక కూడా నువ్వు వాటిని విడిచిపెట్టలేదా.... విడిచిపెట్టమ్మా... ఇక...నాకు టిఫిన్ పెడితే నేను ఆఫీసుకు వెళతాను" అన్నాడు వంశీ.

"ఆ....ఆ.... వస్తున్నా దోశపిండి రడీగా వుంది. ఈలోపు నువ్వు స్నానం చేసిరా! నేను టిఫిన్ రడీ చేస్తాను" అంటూ వంటగదిలోకి వెళ్ళింది సుజాత.

♦♦♦

శివమ్మకు సుజాత ఇంటి సంగతులు అన్నీ తెలుస్తూనే ఉన్నాయి. సుజాత ఇంటి మీదుగానే మెయిన్ రోడ్డులోకి వెళ్ళాలి. సుజాత శివమ్మను పలకరించడం మానేసింది. శివమ్మ కూడా ఎవరో తెలియనట్టుగానే ఉంది. సుజాత ఇంటి నుండి చూస్తే శివమ్మ ఇల్లు కనబడుతూనే ఉంటుంది. అక్కడ జరిగే సంగతులు కూడా సుజాత చెవిన పడుతూనే ఉన్నాయి. సుజాత అనుభవించిన అద్దె ఇంటి తాలుకూ బాధలు ప్రతిరోజు వినిపిస్తూనే వున్నాయి.

రోజులు గడుస్తున్నాయి. ఒకరోజు ఉన్నట్టుండి శివమ్మ, సుజాత ఇంటి గుమ్మంలోకొచ్చి నిలబడింది. సుజాత ఒక్కసారి షాక్ అయ్యి శివమ్మవైపు చూస్తూ ఉండిపోయింది. ఆవిడ ఎందుకు వచ్చిందో అర్థం కాలేదు. ఆవిడ ముఖం చాలా నీరసంగా వుంది.

సుజాత పలకరించకుండా చూస్తూ ఉండిపోవడంతో శివమ్మే "ఏవండి మీతో కొంచెం మాట్లాడాలి" అంది.

సుజాత కంగారుపడి "ఆ! రండి. రండి." అని ఇంట్లోకి ఆహ్వానించింది.

శివమ్మ ఇంట్లోకి వచ్చి కూర్చుంటూనే నేరుగా సంభాషణ మొదలెట్టింది. "మా ఇంట్లో అన్ని పోర్షన్లు ఖాళీగానే వున్నాయి. కాస్త ఎవరైనా వుంటే చెబుతారా?" అంది.

సుజాత ఉక్రోషం ఆపుకోలేకపోయింది. సమయం చిక్కింది అనుకుని అందుకుంది "ఎందుకండీ ఉన్నవాళ్ళతో గొడవపడి వాళ్ళను వెళ్ళగొట్టే వరకు మీరు ఊరుకోరు. మేము ఎలా చెబుతాం అనుకున్నారు. మీ ఇంట్లో ఉండి మేము ఎన్ని బాధలు పడ్డామో మా నోటితోనే చెప్పాలా. మేము ఎవరికీ చెప్పం. మీ ఇంటికి తీసుకొచ్చి వాళ్ళను బాధపెట్టే పని మేము పెట్టుకోం" అంది కఠినంగా.

సుజాత ఇంత ధైర్యంగా శివమ్మను నిలదీయడంలో సొంత ఇల్లు మహత్యం లేకపోలేదు.

"అలా అనకండి. నేను నిజంగా మిమ్మల్ని చాల బాధపెట్టాను. అందుకే ఇప్పుడు బాధపడుతున్నాను. నన్ను క్షమించండి." అంది శివమ్మ దీనంగా.

" దాదాపు ఆరు నెలల నుండి మా ఇంటి అన్ని పోర్షన్లు ఖాళీగా వున్నాయి. మేము లోను కట్టుకోవాలి." అని అంటుంటే ఆమె మాటకు సుజాత అడ్డు వచ్చి "అదేవిటండీ మీరు చాలా కష్టపడి కట్టాను" అన్నారు కదా! "లోను అంటారేమిటి?" అంది.

"అవును స్థలం మా అమ్మ ఇచ్చింది. లోను తీసుకుని కట్టాము. ఈ ఆరు నెలల నుంచి చాలా కష్టంగా వుంది. నాదే తప్పు వచ్చిన వాళ్ళని లెక్కచేయకుండా వాళ్ళతో అమర్యాదగా ప్రవర్తించాను. చీటికి మాటికి వాళ్ళ ఇంటికి వెళ్ళి ప్రతి అంగుళాన్ని పరిశీలించేదాన్ని. వాళ్ళు నా ఇంటిని పాడు చేసేస్తారన్న భయంతో. ఇప్పుడు తెలుస్తుంది. వాళ్ళ అవసరం కొద్ది వాళ్ళు నా ఇంట్లో వున్నారు. నేను నా అవసరానికి ఇల్లు ఇచ్చాను. ఇందులో ఎవరి అవసరం వారిది. కాని నేనే ఎక్కువగా వాళ్ళతో చిన్న విషయాన్ని పెద్దది చేసి వాళ్ళు ఇల్లు ఖాళీ చేసేలా ప్రవర్తించేదాన్ని, వాళ్ళు నాకు అద్దె డబ్బులు ఇచ్చినా, ఇల్లు నాదే కదా అనే అహంభావంతో కళ్ళు పొరలు కమ్మాయి. అవి ఇప్పటికి తెరుచుకున్నాయి. మా ఇంటాయన, పిల్లలు నన్ను ప్రతిరోజు తిడుతున్నారు. 'వచ్చిన అందర్నీ నీ ధాటికి తట్టుకోలేక వెళ్ళిపోయేలా చేశావు. ఇప్పుడు ఎవరూ రావటం లేదు' అంటున్నారు. చుట్టుపక్కల వాళ్ళు కూడా నేను చాలా గొడవ మనిషిని అని, అద్దెకు వచ్చేవాళ్ళను కూడా రానివ్వడం లేదు. మా ఇంటాయన లోను నన్ను కట్టమంటున్నారు. నేను ఎక్కడనుంచి తెచ్చి కడతాను. నా ఇల్లు నాకు దక్కేలా లేదు. బ్యాంకు వాళ్ళు ఇంటికి కూడా వస్తున్నారు. మా ఇంట్లో ప్రతి రోజు ఇదే గొడవ" అంటూ కళ్ళ నీళ్ళు పెట్టుకుంది.

సుజాతకు జాలి కలిగింది. "మీరు ఏమీ అనుకోనంటే ఒకటి చెబుతాను. అద్దెకు వున్నవాళ్ళు మీరు ఇంటి ఓనరు అనే భయంతో కాస్త జాగ్రత్తగానే వుంటారు. మీరు ప్రతిరోజు వాళ్ళ ఇంటికి ఏదో ఒక వంకపెట్టుకుని ఇదేమిటి, అదేమిటి అని ప్రతి చిన్నదానికి వాళ్ళని ప్రశ్నిస్తే వాళ్ళకి ఒక్క క్షణం కూడా వుండబుద్ధి కాదు. వాళ్ళతో మీరు కాస్త ఉదారంగా, ప్రేమగా వుంటూ వాళ్ళు కూడా మీ కుటుంబ సభ్యులే అనుకోవాలి. వాళ్ళు మీకు రెట్టింపు ప్రేమని అందిస్తారు. అప్పుడు మీ ఇల్లు విడిచి వెళ్ళాలంటే వాళ్ళకి వాళ్ళ సొంత వాళ్ళని వదిలి వెళుతున్న బాధ కలుగుతుంది. అంతెందుకు మాక్కూడా మీ మీద కోపంతోనే అద్దె ఇంటి బాధ పడలేక సొంత ఇంటి కోసం పట్టువదలని విక్రమార్కుడిలా ప్రయత్నించి సాధించాం. పరోక్షంగా మేము ఇల్లు కట్టుకోడానికి మీరే కారణం" అంది సుజాత.

"నిజమే మీరు చెప్పేది. నేను నా తప్పు తెలుసుకున్నాను. ఇప్పటి నుంచి అద్దెకుండే వాళ్ళతో బాగా వుంటాను. కానీ మీరు ఎవరైనా ఉంటే చెప్పండి" అంటూ లేవబోయింది శివమ్మ.

సుజాత తనని ఆగమని చెప్పి లోపలికి వెళ్ళి ఒక ప్లేటులో పూలూ పళ్ళూ, చీర తీసుకొచ్చి శివమ్మకు బొట్టు పెట్టి అవన్నీ చేతిలో పెట్టింది.

"ఇవన్నీ ఏంటి!" అంటూ శివమ్మ ఆశ్చర్యానికి లోనయ్యింది.

"మాకు సొంతిల్లు రావడానికి పరోక్షంగా మీరే కారణం. అందుకే ఇదంతా..." అంది సుజాత.

"వద్దమ్మా చచ్చినపామును ఇంకా చంపకు" అంటూ పవిటచెంగుతో కళ్ళు వత్తుకుంటూ "వస్తానమ్మా" అంటూ గేటు వైపు అడుగులు వేసింది శివమ్మ.

ఆమె వెళ్ళిన వైపు చూస్తుండిపోయింది సుజాత.

✦

కథలకు ఆహ్వానం

ప్రజాశక్తి ఆదివారం అనుబంధం స్నేహ కథలకు ఆహ్వానం పలుకుతోంది. మంచి కథలను ఎంపిక చేసి ప్రచురిస్తాం. కథ సమకాలీన పరిణామాలు, పరిస్థితుల నేపథ్యంగా వుండాలి. ప్రపంచీకరణ నేపథ్యంలో వివిధ రంగాల్లో చోటు చేసుకున్న, చేసుకుంటున్న విపరిణామాలను కథాంశంగా తీసుకోవచ్చు. ప్రగతిశీల చైతన్యాన్ని, ఆత్మ విశ్వాసాన్ని పెంపొందించే కథలకు ప్రాధాన్యత. మూఢనమ్మకాలు పెంచేవిగా, ఏ సామాజిక తరగతిని ప్రత్యేకంగా నొప్పించేదిగా వుండకూడదు. మాండలికాలు ఉపయోగించినా కథన శైలి అందరికీ బోధ పడేలా వుండాలి. నవ్యత, వైవిధ్యం కలిగిన కథలకు ప్రత్యేక ఆహ్వానం.

నిబంధనలు

కథ నిడివి ప్రింటులో మూడు ఎ4 కాగితాల్లో వుండాలి. చేతిరాతలో అయితే 8 నుంచి 10 కాగితాల్లో వుండాలి. ప్రింటయినా, చేతిరాతైనా కాగితానికి ఒకవైపు మాత్రమే వుండేలా... జిరాక్స్ ప్రతిని పంపాలి. కథలను తిప్పి పంపడం వుండదు. పేరు, పూర్తి చిరునామా, ఫోన్ నెంబరు తప్పక రాయాలి. మా చిరునామా: స్నేహ, ప్రజాశక్తి దినపత్రిక, హౌస్ నెం. 27-30-4, ఆకుల వారి వీధి, గవర్నర్ పేట, విజయవాడ-2.

మెయిల్ అడ్రస్:

snehaweekly.praja@gmail.com

-ఎడిటర్

భప్పా ఆలూ

కావాల్సిన పదార్థాలు

బంగాళ దుంపలు చిన్నవి - 200 గ్రాములు
ఆవ నూనె - 2 టేబుల్ స్పూన్లు
(జీలకర్ర, సోంపు, మెంతులు, ఆవాలు, నల్ల జీలకర్ర) - 1 టేబుల్ స్పూన్
ఎండుమిర్చి - 2
ఆవాల పేస్ట్ - 1/2 టేబుల్ స్పూన్
పెరుగు - 1 టీ స్పూన్
కొబ్బరి పేస్ట్ - 3/4 టీ స్పూన్
పచ్చిమిర్చి పేస్ట్ - 1/2 టీ స్పూన్
నిమ్మ రసం - కొద్దిగా
ఉప్పు - తగినంత
పసుపు - చిటికెడు

తయారుచేసే విధానం

ముందుగా బంగాళ దుంపల చెక్కు తీసి ఉడికించి పక్కన పెట్టుకోవాలి. స్టౌ పై పాన్ పెట్టి కొద్దిగా నూనె వేసి వేడెక్కాక జీలకర్ర, సోంపు, మెంతులు, ఆవాలు, నల్ల జీలకర్ర, ఎండు మిర్చి వేసి బంగారు రంగు వచ్చే వరకు వేయించాలి. ఈ మిశ్రమాన్ని ఉడికించి పెట్టుకున్న బంగాళ దుంపల్లో వేసి బాగా కలిపి పక్కన పెట్టుకోవాలి. ఒక బౌల్‌లో ఆవాల పేస్ట్, పెరుగు, కొబ్బరి పేస్ట్, పచ్చిమిర్చి పేస్ట్, పసుపు వేసి కలుపుకోవాలి. ఇందులో ఉప్పు, నిమ్మరసం, బంగాళదుంపల మిశ్రమం కూడా వేసి కలపాలి. ఉప్పు, నిమ్మరసం సరిచూసుకుని కొద్దిగా ఆవిరి పట్టేలా స్టౌ పై ఉంచి దించేయాలి. తర్వాత ఈ మిశ్రమాన్ని ఉంచిన పాత్రని అరిటాకులతో కప్పి 5 నిమిషాల పాటు ఉంచితే రుచికరమైన భప్పా ఆలూ రెడీ.

కావాల్సిన పదార్థాలు

వంకాయలు పెద్దవి - 5
అల్లం-వెల్లుల్లి పేస్ట్ - 1 టేబుల్ స్పూన్
కారం - 2 టీ స్పూన్లు
కొత్తిమీర పొడి - 1 టీ స్పూన్
పసుపు - 1 టీ స్పూన్
ఉల్లితరుగు - 1/2 కప్పు
పచ్చిమిర్చి తరుగు - 4 టేబుల్ స్పూన్లు
ఉప్పు - తగినంత
నిమ్మరసం - కొద్దిగా
అల్లం తరుగు - 2 టేబుల్ స్పూన్లు
గరమ్ మసాల - 2 టేబుల్ స్పూన్లు
ఆవనూనె -1 కప్పు

తయారు చేసే విధానం

3 వంకాయల్ని శుభ్రంగా కడిగి ఒక ప్లేట్‌లో పెట్టి ఆరనివ్వాలి. ఒక బౌల్‌లో అల్లం వెల్లుల్లి పేస్ట్, కారం, పసుపు, కొత్తిమీర పొడి, గరమ్ మసాల, ఉప్పు, నిమ్మ రసం వేసి బాగా కలుపుకోవాలి. ఇప్పుడు వంకాయల్ని మధ్యకు తరిగి అల్లం-వెల్లుల్లి మిశ్రమాన్ని పెట్టి పక్కన పెట్టుకోవాలి. ఇప్పుడు మిగిలిన వంకాయల్ని స్టౌపై కాల్చి పైతోలు తొలగించాలి. ఒక బౌల్‌లో ఉల్లి తరుగు, వంకాయ గుజ్జు, పచ్చిమిర్చి తరుగు, అల్లం తరుగు, కొత్తిమీర, ఉప్పు, నిమ్మ రసం వేసి బాగా కలుపుకోవాలి. ఒక పాన్‌పై ఆవనూనె వేసి వేడెక్కిన తర్వాత అల్లం వెల్లుల్లితో స్టఫ్ చేసి పెట్టుకున్న వంకాయల్ని బాగా వేయించి మధ్యకి కట్ చేయాలి. వేయించిన ముక్కలపై ఉల్లితరుగు మిశ్రమాన్ని అద్ది వేడి వేడిగా అతిథులకి వడ్డించండి.



భైంగన్ భజ్జా

చొర్‌చొరీ

కావాల్సిన పదార్థాలు

ఆవనూనె - 4 టేబుల్ స్పూన్లు, వెల్లుల్లి రేకలు - 4
అల్లం తరుగు - 2 టీ స్పూన్లు, పచ్చిమిర్చి - 2
బిర్యాని ఆకులు - 3
(ఆవాలు, జీలకర్ర, సోంపు, మెంతులు) - 1 టేబుల్ స్పూన్, బంగాళదుంప తరుగు -1 టేబుల్ స్పూన్
వంకాయలు - 4
కాలీఫ్లవర్ తరుగు - 1 కప్పు
గుమ్మడికాయ తరుగు - 1 కప్పు, ఉప్పు - తగినంత
పంచదార - చిటికెడు
పసుపు - 1/4 టేబుల్ స్పూన్, ధనియాల పొడి - 1/4 టేబుల్ స్పూన్
జీలకర్ర పొడి - 1/4 టేబుల్ స్పూన్, పచ్చిమిర్చి - 1
కొత్తిమీర తరుగు - 1/4 కప్పు

తయారుచేసే విధానం

ముందుగా స్టౌపై పాన్ పెట్టి కొద్దిగా ఆవనూనె వేసి వేడెక్కిన తర్వాత అల్లం వెల్లుల్లి పేస్ట్, పచ్చిమిర్చి పేస్ట్, ఆవాలు, జీలకర్ర, సోంపు, మెంతులు, చిటికెడు ఉప్పు వేసి వేయించాలి. వీటిని ఒక బౌల్‌లోకి తీసి పక్కన పెట్టుకుని బంగాళ దుంప ముక్కల్ని వేసి కొద్ది సేపు వేయించాలి. ఇప్పుడు కాలీఫ్లవర్ తరుగును వేసి ఉడికించాలి. ఈ మిశ్రమంలో కొద్దిగా నీరు, ఉప్పు, పసుపు, ధనియాల పొడి, జీలకర్ర పొడి వేసి మూత పెట్టి 15 నిమిషాల పాటు ఉడకనివ్వాలి. తర్వాత. గుమ్మడికాయ ముక్కలు, వంకాయ ముక్కల్ని కూడా వేసి కూరగాయ ముక్కల్నీ పూర్తిగా ఉడికే వరకు ఉంచాలి. తర్వాత ముక్కల్ని చిదిమి మరో రెండు నిమిషాలు ఉడకనిచ్చి తర్వాత ఒక బౌల్‌లోకి తీసుకోవాలి. ఇప్పుడు కొత్తిమీర తరుగుతో గార్నిష్ చేస్తే చొర్‌చొరీ రెడీ.



లెక్కించండి

ఇక్కడ ఒక్కో బాక్సులో కొన్ని జంతువులు, కీటకాలనుంచాం. అయితే మీరు చేయాల్సిందేంటంటే ఏ బాక్సులో ఎన్నున్నాయో లెక్కించి కింద ఇచ్చిన ఖాళీల్లో వాటి సంఖ్యని రాయండి.



లిటిల్ స్టార్

హాయ్ ఫ్రెండ్స్.. నేనొక సింగర్‌ని! ఇది నా చిన్ననాటి ఫోటో ఇంతకీ నేనెవరో చెప్పండి?

జ: హేమచంద్ర

చుక్కలు కలపండి



ఏ నీడ ఎవరిది

పిల్లలూ! ఇక్కడ కొన్ని వాహనాలు.. వాటి ఎదురుగా నీడలు ఉన్నాయి. ఏ వాహనం నీడ ఎక్కడుందో గుర్తించి వాటిని జత చేయండి.



అతికిద్దాం

చింటూకి ఈ మధ్య అల్లరి మరీ ఎక్కువైపోయింది. పెంగ్విన్ బొమ్మను కత్తిరించి అతికించకుండా వెళ్లిపోయాడు. ఇక్కడిచ్చిన బొమ్మ ఆధారంగా మీరు దాన్ని జాగ్రత్తగా అతికించేయండి.





నీడతో బొమ్మ

దారి కనుక్కోండి

ఇక్కడ ఒక జంతువు చెట్టు కొమ్మపై కూర్చున్న వాళ్లమ్మ దగ్గరి కెళ్లే దారి తెలీక తికమక పడుతోంది. గజిబిజిగా వున్న ఈ మార్గంలో వాళ్ల అమ్మ దగ్గరికి వెళ్లే దారిని మీరే కనిపెట్టండి.



ఎనిమిదేళ్లకే గేమింగ్ యాప్

పిల్లలూ మీరు సమయం దొరికినప్పుడల్లా అమ్మానాన్నల దగ్గర్నుంచి మొబైల్ లాగేసుకుని యాంగ్రీబర్డ్స్, సబ్ వేసర్ఫర్, ఫామ్ వ్యాలీ, బైక్ రేస్ ఇలా రకరకాల గేమ్స్ ఆడేస్తుంటారు. ఒక్కో లెవల్‌లో ఒక్కో థీమ్‌తో స్కోర్‌ని పెంచుకుంటూ ఆడే ఈ ఆటలన్నీ భలేగా ఉంటాయి కదూ. మరి అచ్చం అలాంటి ఒక గేమ్ యాప్‌ని డిజైన్ చేశాడు ముంబయికి చెందిన ఎనిమిదేళ్ల మేధాంశ్ మెహతా. ఆశ్చర్యంగా ఉందా.... మన సమాజంలో ఉన్న సమస్యల్నే మేధాంశ్ తన గేమ్ యాప్‌కి థీమ్‌గా ఎంచుకున్నాడు. ఇంతకీ తను డిజైన్ చేసిన గేమ్ యాప్ పేరేంటో తెలుసా? 'లెట్ దేర్ విల్‌బి లైట్'. పరిశ్రమల వల్ల రోజురోజుకీ వాతావరణంలో కాలుష్యం పెరగడంతోపాటు వ్యవసాయానికి చెట్ల నరికివేతతో పర్యావరణం పాడైపోతోంది. ఇలా భూమికి నష్టం చేయకుండా ఊళ్లను ఎలా తయారుచేయొచ్చనేది గేమ్‌లో లక్ష్యం. మొక్కలు నాటుతూ ఖాళీ ప్రదేశాల్లో అనువైన చోట్లో ఇళ్లు కడుతూ పరిశ్రమల వ్యర్థాలు నదుల్లో కలవకుండా జాగ్రత్త తీసుకుంటూ సాగిపోవాలి. మౌలిక సదుపాయాలని అభివృద్ధి చేసుకుంటూ వ్యవసాయం, దేశ ఆర్థిక పరిస్థితుల మధ్య సమతుల్యతని ఎలా సాధించాలనేదే ఈ గేమ్‌లో ప్రధానాంశం. ఒక్కో లెవెల్‌కి చేరే కొద్దీ మన ఆలోచనలకి పదును పెట్టే వివిధ అంశాలు ఈ గేమ్‌లో ఉంటాయి. సమాజం పట్ల గొప్ప



అవగాహనతో మేధాంష్ చేసిన ఈ గేమ్ పిల్లల ఆలోచనా తీరులో మార్పు తెస్తుందంటూ మైక్రోసాఫ్ట్ సీఈవో సత్య నాదెళ్లతో పాటు పలువురు మేధావులు తెగ పొగిడేశారు.

పదవికాసం - 24

కూర్పు: టి.డి. ప్రసాద్

1	2	3		■	4		■	5	6
7			■	8		■	9		
■		■	10		■	11			■
12	■	13		■	14			■	15
16		■	17				■	18	
■	19	20		■		■	21		■
22	■	23			■	24		■	25
■	26	■		■	27		■	28	■
29	■	30	■	31	■	32			33
34				■	35	■	36		

ఆధారాలు

అడ్డం

1. ఖజానా, బొక్కసం (4)
4. 24 గంటలు (2)
5. నష్టం కాదు (2)
7. క్వింటాళ్లు, కిలోలు, --- (3)
8. ఏడాది (2)
9. అందం, సౌందర్యం (3)
10. మూతి, ముక్కు, కళ్లు, చెవులు ఉండేది (2)
11. గౌరవంగా మీరు (3)
13. గమకాలు తొలి 50 శాతం (2)
14. విలన్, హీరో పాత్రలు వేసి 2013లో కీర్తిశేషులైన డిస్కోశాంతి భర్త (3)
16. అన్నం (2)
17. శీతలము సరిగా లేదు (4)
18. సత్యం, యదార్థం (2)
19. లాల్ లేని అమలాపాల్ (3)
21. ఇది చేసిన వారు తీర్చడానికి నానా తంటాలు పడతారు (2)
22. క్రికెట్లో అరుదుగా సంభవించేది, మెడకు కట్టుకునేది (1)
23. అందానికి మెరుగులు (3)
24. మూతి కింద ఉండేది (2)
25. నయా ఇంగ్లీషులో (1)
26. ఆంగ్లంలో రండి (1)
27. నటుడు పోసాని కృష్ణమురళి ఫేవరెట్ డైలాగ్ ఐలవ్‌యు --2)
31. 'రు' చేరిస్తే ప్రవహించేది, 'దు' చేరిస్తే 49 వర్గమూలం (1)
32. గజిబిజి రచయిత (4)
35. ఆవు మెడకింద ఉండేది (4)
36. ఇంగ్లీషులో పొయ్యి (1)
37. మీ బంధువు కాదు (3)

నిలువు

1. పంజాబుకు చెందిన నృత్యం (2)
2. మునుపటిలా డాబాలు లేవు 6,1,8 (3)
3. 'తరంగాలు' తరం గతించింది (3)
4. ఇది వచ్చి మద్దెలతో మొర పెట్టుకుందట (2)
5. నల్లకోటు ప్లీడరు (3)
6. అంతరాయం, ఆటంకం (2)
8. చెరసాలే (2)
9. పనీపాట లేనివాడు (3)
10. తాంబూలం ఆకులు (6)
11. తహశీల్దారు చివర్లో లేరు (3)
12. ఆవిడా మా ఆవిడే, అందరివాడు సినిమాల్లో నటించిన హిందీ నటి (2)
14. పెద్దలు రాసిపంపే లేఖ (3)
15. మందులు వాడే రోగులు కొన్ని ఆహార పదార్థాలు తినొద్దని కొందరు వైద్యులు విధించే నిషిద్ధం (2)
18. ఇది చేసినవారు శిక్ష అనుభవిస్తారు (2)
20. ఆద్యంతాలు లేని తమసోమ (2)
21. ఆటంకం, వెడల్పు (2)
24. పూర్ణం లోపించిన గంజాయి (3)
28. కాటువేయు, కొరుకు (3)
29. రంగస్థలం, నాట్యస్థలం (2)
30. దోలు తల్లకిందులు (2)
33. తల్లి పైకి (2)
34. శాసనం (2)

సుడోకు

	3						5	
1		8			9	4		7
6	5	9	4	1			2	3
	9		5		6	2		
2		5				3		6
		6	7		2		8	
4	6			8	5	7	1	2
9		1	6			5		8
	8						9	

గతవారం జవాబులు

2	3	8	9	7	4	1	5	6
4	1	5	2	3	6	7	8	9
6	7	9	8	5	1	2	3	4
7	2	3	6	4	5	8	9	1
8	9	1	7	2	3	4	6	5
5	6	4	1	9	8	3	2	7
9	4	6	3	8	7	5	1	2
3	5	2	4	1	9	6	7	8
1	8	7	5	6	2	9	4	3

1 వ	2 రు	డు	■	3 క	న్ను	■	4 క	మి	5 టీ
6 ర	ణం	■	7 కి	ల	■	8 బా	షా	■	టీ
ద	■	9 కో	త	లు	■	10 సా	యం	త్రం	■
■	11 కి	టి	కి	■	12 ఊ	ట	■	■	13 జో
14 మ	క్లీ	■	15 త	16 ల	స	రి	■	17 వ	ల
గ	■	18 త	లు	పు	లు	■	19 సు	డి	■
■	20 వి	ల	■	వ	■	21 న	ర్సు	■	22 లై
23 అ	ల	■	24 జై	■	25 లు	■	26 కో	మా	■
27 ని	శా	28 ని	■	29 స్లో	■	30 పు	రే	■	31 జూ
32 శా	కా	హా	రం	■	33 ష	ష్టి	■	34 డ్రో	న్

చిత్తరువు యాత్ర





టర్కీలోని బుర్సాకు చెందిన కళాకారిణి తులయ్ పలాస్ ఎక్కడికి వెళ్లినా ఓ పుస్తకాన్ని, పెన్నును వెంట తీసుకెళ్తుంది. ముఖ్యంగా విహార యాత్రలు చేసే సమయంలో. యాత్రా డైరీ రాయడానికి కాదు గీయడానికి. ఓ మంచి కట్టడమో, ప్రాంతమో కనిపిస్తే యాత్రికులు సాధారణంగా ఏం చేస్తారు? కెమెరాతోనో, స్మార్ట్‌ఫోన్‌తోనో క్లిక్‌మనిపిస్తారు. స్టిక్‌ను అంత దూరం సాగదీసి క్షణాల్లో పదుల సెల్ఫీల్ని తీసుకోడానికే ఎక్కువ సరదా పడుతుంటారు. కానీ తులయ్ అలా కాదు. కాలం మరిచి మరీ వాటిని తన ఆర్ట్ బుక్‌లోకి తర్జుమా చేసేస్తుంది. డ్రాయింగ్‌లో మునిగిపోయి తీరిగ్గా పర్యాటక ప్రాంతాల రమణీయతను, శిల్ప, నిర్మాణ కళలోని విలక్షణీయతను కొసరి కొసరి అనుభూతి చెందుతుంది. తులయ్‌కు చదువుకునే రోజుల్లో పాఠాల్ని వాక్యాల్లో రాయడానికి ఇబ్బందిగా అనిపించేదట. ఏదైనా కథనో, విషయాన్నో బొమ్మల రూపంలో పుస్తకంలో గీసేదట. చిత్రకారిణిగానే స్థిరపడాలని టర్కీ రాజధాని ఇస్తాంబుల్‌లోని మిమార్ సినాన్ ఫైన్ ఆర్ట్స్ విశ్వవిద్యాలయంలో ఆమె డిగ్రీ పూర్తి చేసింది. ఆ తర్వాత మార్కాబాంకా అనే యాడ్ ఏజెన్సీని నడిపే స్థాయికి చేరుకుంది.





రెమ్మల్లో రమ్యత

పూలే పెదాలై, లతలే కురులై ఓ ముఖారవిందం వికసిస్తే ఎంత అద్భుతంగా ఉంటుంది. కాలిఫోర్నియాకు చెందిన తల్లీ కూతుళ్లు విక్కీ, బ్రూక్‌లు ఆ కళను చేజిక్కుంచుకున్నారు. రాలిపడే కుసుమాల్ని, చెదిరిపోయే రెమ్మల్ని ఓ చోట పేర్చి పోర్ట్రెయిట్‌లు అలంకరించేస్తుంటారు వీళ్లిద్దరూ. గౌతమ బుద్ధుడితోపాటు ప్రఖ్యాత చిత్రకారిణి ఫ్రీడా కల్హో ముఖ చిత్రాల్ని పుష్పించేశారు తమ కళతో.

Check List

Book Number	KNSR09B129	Date	03/09/22
Front Cover	yes	Back Cover	yes
Blank Pages	NO		
Missing Pages	NO		
Prepared By	Mouni	Cutting By	Mouni
Scanned By	Shameera	Pages	29